ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

కాకినాడ జిల్లా వార్తలు

శుక్రవారం 29 ఆగస్టు 2025 | 5





జెమ్స్ వినాయక

కాకినాడ జగన్నాథపురంలో రూ.2లక్షల ఖర్చుతో ఏడు రోజుల్లో రూపొందించిన టన్ను జెమ్స్ బిళ్లలతో 16 అడుగుల గణనాథుడు

జయ.. జయ.. జయ.. జయ.. వినాయక

- జిల్లాలో ఘనంగా గణపతి నవరాత్రులు ప్రారంభం

ఆపరేషన్ సింధూర్ గణపతి



కాకినాడ ఏపీఎస్పీ ఎదురుగా ఉన్న తిరుమల ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేసిన ఆపరేషన్ సిందూర్ వినాయకుడు



గొల్లప్రోలులో వినాయకుడిపై కొలువుదీరిన శివుడు



కాకినాడ జేఎన్‌టీయూ గేటు వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడు

అలల బీభత్సం!



ఉప్పాడ-కాకినాడ బీచ్ రోడ్డులో రహదారిపైకి వచ్చిపడుతున్న కెరటాలు

బీచ్‌రోడ్డులో వాహన రాకపోకలు నిషేధం


సర్పవరం జంక్షన్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): కాకినాడ బీచ్‌రోడ్డులో శుక్రవారం ఉదయం 5గంటలనుంచి 10గంటల వరకు వాహనాల రాకపోకలను నిషేధించినట్లు, ప్రత్యామ్నాయ మార్గాల్లో రాకపోకలు సాగించాలని తిమ్మాపురం ఎస్‌ఐ గణేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 6(ఏ) నావెల్ యూనిట్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో వెల్నెస్ రన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకోసం ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యల్లో భాగంగా ఉదయం ఐదు గంటలపాటు అన్ని రకాల వాహనాలను అనుమతించబోమన్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ రూట్లలో వెళ్లాలని కోరారు.

రేపు లాటరీ ద్వారా బార్ల ఎంపిక

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ఈనెల 30న కలెక్టరేట్‌లో జిల్లాలో జనరల్ కేటగిరీ, గీత కులాల బార్లకు లాటరీ విధానంలో ఎంపిక చేస్తామని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కుమారి తెలిపారు. ఈనెల 30వతేదీ ఉదయం 7.30గంటలకు బార్ లైసెన్స్‌కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కలెక్టరేట్‌లో వివేకానందహాలుకు ఎంట్రీపాస్‌తోపాటు ఆధార్‌కార్డు తీసుకుని హాజరుకావాలన్నారు. ఉదయం 8గంటలకు లాటరీ తీయగా లాటరీ తగిలిన వారికి బార్ లైసెన్స్‌లు అందజేస్తామన్నారు.

స్పెషల్.. థీమ్!

- ఉమ్మడి జిల్లాలో థీమ్ బేస్డ్ పట్టణాల ఏర్పాటుకు కసరత్తు
- నగరానికి చేరువలో ఉన్న ప్రాంతాల అభివృద్ధి
- ల్యాండ్ బ్యాంకులు సిద్ధం చేసేలా కార్యాచరణ
- తొలివిడత రాష్ట్రంలో ఆరు నగరాల ఎంపిక
- వాటిలో కాకినాడ, రాజమహేంద్రవరం



నగరాలతోపాటు చుట్టుపక్కల పట్టణాలూ అభివృద్ధి చెందాలి. స్థిరమైన, వినూత్న రీతిలో థీమ్ బేస్డ్ పట్టణాలు అభివృద్ధి చేయాలి. ఇందులో భాగంగా అక్కడ ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు భూములను సేకరించే పనిలో సర్కారు నిమగ్నమైంది. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నేతృత్వంలో ఈ పనులు జరుగుతున్నాయి.

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

నగరాల్లో జనాభా పెరుగుతోంది. శివారు ప్రాంత గ్రామాలు సైతం నగరాలకు చేరువవుతున్నాయి. చుట్టుపక్కల పట్టణాలు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయి. వాటి విస్తీర్ణం పెరుగుతోంది. భావి అవసరాల మేరకు ఇప్పటి నుంచే తగిన సదుపాయాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. 'థీమ్ బేస్డ్' పట్టణాల నిర్మాణానికి కసరత్తు చేస్తోంది. తొలిదశలో ఆరు నగరాల్లో ల్యాండ్ బ్యాంకులను సిద్ధం చేస్తుండగా వాటిలో కాకినాడ, రాజమహేంద్రవరం నగరాలు ఉండడం విశేషం.

రాష్ట్రంలో పెద్దనగరాల్లో ఒకటైన విశాఖ 2011 జనాభా లెక్కల ప్రకారం 18 లక్షలు కాగా, ప్రస్తుతం 21 లక్షల పైమాటే.. ముున్ముందు విశాఖ చుట్టూ ఉన్న అనకాపల్లి, విజయనగరం తదితర ప్రాంతాల్లో థీమ్ బేస్డ్ పట్టణాలు అభివృద్ధి చేయనున్నారు. వీటిలో మౌలిక సదుపాయాలు కల్పించి ఐటీ, వైద్యం, పర్యాటకం, వినోదం, వాణిజ్యం, పరిశ్రమలు ఇలా విభిన్న రంగాల్లో ప్రైవేటు సంస్థల నుంచి పెట్టుబడులు ఆహ్వానించనున్నారు. ఇంచుమించుగా ఇదే విధానాన్ని కాకినాడ, రాజమహేంద్రవరం నగరాల్లోనూ చేపట్టనున్నారు. ఇప్పటికే కాకినాడ నగరానికి చేరువలో పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం పట్టణాలు ఉన్నాయి. ఈ పట్టణాల్లో థీమ్ బేస్డ్ పట్టణ నిర్మాణాలకు ల్యాండ్ బ్యాంకులు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు భూములను అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అక్కడ కల్పించాల్సిన సౌకర్యాలు, ప్రాజెక్టులపై రాష్ట్ర పట్టణ మౌలిక సదుపాయాలు, ఆస్తుల నిర్వహణ సంస్థ (ఏపీయూఐఏఎంఎల్) అధ్యయనం చేస్తోంది. కాకినాడ నగరానికి సమీపంలో పైడా వారి వీధిలో 2 వేల గజాల ఆర్‌అండ్‌బీ స్థలాన్ని, సామర్లకోట పెద్దాపురం బైపాస్‌లోని 50 సెంట్ల భూమి, జి.రాగంపేటలోని ఓ ప్రైవేటు లే అవుట్ స్థలాన్ని, పెద్దాపురం సూరంపాలెంలోని మరో స్థలాన్ని ఇలా నాలుగు చోట్ల ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు పరిశీలించారు. వీటిని అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్, సినిమా థియేటర్లు, పర్యాటకం, వినోదం సంబంధిత ప్రాజెక్టుల ఏర్పాటు కోసం ఔత్సాహికులకు వీటిని అందజేస్తారు. కాకినాడ సమీపంలో భూముల ధరలు అధికంగా ఉండడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో స్థలాలపై దృష్టిసారిస్తున్నారు. ముందుగా భూములను అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధీనంలోకి తీసుకుని.. వాటిని అభివృద్ధి చేస్తారు. నీతి ఆయోగ్ సిఫారసులపై అర్బన్ ఛాలెంజింగ్ ఫండ్ సాధించడం కోసం కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖతో అధికారులు సంప్రదింపులు జరుపుతున్నట్లు అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులు చెబుతున్నారు.

ఆ మూడు పట్టణాల్లో..

కాకినాడ నగరానికి చేరువగా పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం మున్సిపాలిటీలు ఉన్నాయి.ఈ పట్టణాలు అభివృద్ధి కానున్నాయి.నగరాల్లో మాదిరిగానే ఇక్కడా పర్యాటక, వినోదం, మౌలిక సదుపాయాల కల్పన ఇలా పలు అంశాలవారీగా అభివృద్ధి చేసే అవకాశం ఉంది. కాకినాడ నగరానికి సరిసమానంగాను ఈ పట్టణాలను అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. దీనిలో భాగంగా ఈ 'థీమ్ బేస్ పట్టణాలు' తయారు చేసేలా ప్రణాళికలు రచిస్తోంది. ఇదే జరిగితే పట్టణ ప్రజలు సిటీ వాతావరణంలోనే జీవించే అవకాశం ఉంటుంది.





గొల్లప్రోలు మండలం చేబ్రోలులో డీఎస్సీ మెరిట్ అభ్యర్థుల సర్టిఫికెట్లను తనిఖీ చేస్తున్న అధికారులు

అర్ధరాత్రి వరకూ వెరిఫికేషన్

- చేబ్రోలులో డీఎస్సీ అభ్యర్థులు సర్టిఫికెట్ల పరిశీలన
- 1351మందికి 1,029 అభ్యర్థులకే జనరేట్ అయిన కాల్‌లెటర్లు
- సర్వర్‌లో సాంకేతిక సమస్యలతో ఆలస్యం.. నేడూ పరిశీలన

ఈవీఎం గోదాము తనిఖీ

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): కాకినాడ కలెక్టరేట్ వద్ద ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జేసీ రాహుల్‌మీనా గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీప్యాట్‌లకు పటిష్ట భద్రతాఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెల ఈవీఎం, వీవీప్యాట్ గోదామును తనిఖీ చేసి నివేదిక పంపిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో మల్లిబాబు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ జగన్నాథం, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కొత్తపల్లిలో యువకుడు, పెద్దాపురంలో లైన్‌మెన్ మృతి 7

మళ్లీ పెరుగుతున్న గోదావరి 7

కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సహకరించాలి: జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియలకు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు కోరారు. కలెక్టరేట్లో ఆయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వెయ్యి నుంచి 1200 వరకు ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లు 443 ఉన్నాయన్నారు. 1200 మంది పైబడి ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లు 423 ఉన్నాయన్నారు. వీటిలో 400 స్టేషన్లు ఓటర్ల సౌలభ్యాన్ని పరిగణనలోకి తీసుకుని పునర్వ్యవస్థీకరణ, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. పోలింగ్ నిర్వహణకు అనువుగా లేని కేంద్రాలను అనువైన మరో భవనాలకు మార్పునకు ప్రతిపాదిస్తామన్నారు. హేతుబద్ధీకరణ ప్రకారం జిల్లాలో కొత్తగా 183 పోలింగ్ కేంద్రాలు రానున్నాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1640 పోలింగ్ కేంద్రాల్లో 16,40,278 మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్ల నియమాకానికి ఎన్నికల కమిషన్ నిర్దేశించి బీఎల్‌ఏ-2 ఫారమ్‌లో వివరాలను తెలియజేయాలన్నారు. జిల్లాలో చేపడుతున్న ఓటరు జాబితా కార్యక్రమాలు, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, కొత్తపోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదనలు, ఫారం 6,7,8 పరిష్కారాలు, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై సమీక్షించారు. సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు గదుల సాయిబాబా(టీడీపీ), రావూరి వెంకటేశ్వరరావు (వైసీపీ), ఏవీవీ సత్యనారాయణ(జనసేన), సీహెచ్ రమేష్‌బాబు(బీజేపీ), ఎస్.అప్పారావు(బీఎస్పీ), పి.శ్రీనివాసు (ఐఎన్‌సీ), తోకల వరదరాజునంబి(ఆప్), పలివెల వీరబాబు(సీపీఎం), ఎన్నికల అధికారి జగన్నాథం పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల బారులు



గొల్లప్రోలు మండలం చేబ్రోలు సొసైటీ వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

గొల్లప్రోలు,ఆగస్టు28(ఆంధ్రజ్యోతి): రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. జిల్లాకు సరిపడా స్టాకువస్తోందని వ్యవసాయాధికారులు చెప్తున్నా వాస్తవంలో మాత్రం వారం, 15రోజులకు ఒకసారి అరకొరగా స్టాకు వస్తుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సొసైటీకి గురువారం యూరియా లారీ వస్తుందనే సమాచారంతో తెల్లవారుజాము నుంచే రైతులు బారులు తీరారు. వర్షం పడినా కదలకుండా అరకిలోమీటరు మేర క్యూలో నిలుచున్నారు. ఎట్టకేలకు లారీలో 20 టన్నులు యూరియా వచ్చింది. వచ్చిన యూరియా తక్కువగా ఉండడం.. వేయిమందికిపైగా రైతులు క్యూలో నిలుచుని ఉండడంతో పోలీసు బందోబస్తు మధ్య ఒక రైతుకు ఒక బస్తా వంతున మాత్రమే పంపిణీ చేశారు. సగంమందికిపైగా రైతులకు యూరియా అందకపోవడంతో వా రు నిరసనకు దిగారు. ఒక యూరియా బస్తా ఎలా సరిపోతుందని రైతులు ప్రశ్నించారు. ఒక ఎకరం ఉన్నా పది ఎకరాలు ఉన్నవారికి ఒకేరీతిన ఎలా సరఫరా చేస్తారని నిలదీశారు. ఒకానొక సమయంలో రైతుల మధ్య తోపులాట జరిగింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని సర్దుబాటు చేశారు.

ఆధార్, పాస్‌బుక్ ఉంటేనే..

ఇకనుంచి ఆధార్‌కార్డు, రైతుల పట్టాదారు పాసుబుక్ ఆధారంగానే యూరియాను పంపిణీ చేస్తామని గొల్లప్రోలు మండల వ్యవసాయాధికారి కేవీవీ సత్యనారాయణ తెలిపారు. ఈ విషయాన్ని రైతులు గుర్తించి యూరియా కోసం వచ్చేవారు తప్పనిసరిగా ధ్రువీకరణపత్రాలు తీసుకురావాలని సూచించారు.

ఎరువుల దుకాణాలపై దాడులు

- గత మూడురోజుల్లో 133 దుకాణాల తనిఖీ
- ఆరు దుకాణాలపై కేసులు నమోదు

కలెక్టరేట్(కాకినాడ),ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలో యూరియాకు భారీగా డిమాండ్ ఉండడంతో కృత్రిమ కొరత సృష్టించకుండా వ్యవసాయశాఖ, విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. గత మూడురోజుల్లో 133 ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఆరు దుకాణాలపై 6ఏ కేసులు నమోదు చేశారు. యూరియా స్టాక్ రికార్డుల్లో వ్యత్యాసాలు, యూరియాను ఎంఆర్‌పీ కంటే అధికంగా విక్రయించడంతో ఆరు దుకాణాలపై 6ఏ కేసులు నమోదు చేశారు. సామర్లకోట, గొల్లప్రోలు, జగ్గంపేట, తాళ్లరేవు మండలాల పరిధిలో దుకాణాలపై కేసులు నమోదయ్యాయి.



కిక్కిరిసిన అయినవిల్లి

అయినవిల్లి, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): అయినవిల్లి శ్రీసిద్ధివినాయక ఆలయంలో వినాయకచవితి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. తొలిపూజలు అందుకునే దైవం, విఘ్నాలు తొలగించే స్వామి, బుద్ధి-సిద్ధులను ప్రసాదించే, ప్రమద గణాధిపతి పర్వదినమైన శ్రీవినాయక చవితి సందర్భంగా అయినవిల్లి శ్రీసిద్ధివినాయక ఆలయానికి భక్తులు పోటెత్తారు. చవితి ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ రకాల పుష్పాలతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. బుధవారం ఉదయం 3.45 నుంచి స్వామివారికి అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శైవాగమ మోక్త ప్రకారంగా ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ మాచరి వినాయకరావు ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల పండ్ల రసాలతో శ్రీరుద్రాభిషేకం, లక్ష దుర్వార్చన, గణపతి కల్పము, శ్రీలక్ష్మీ గణపతి హోమాలు నిర్వహించారు. మధ్యాన్ని 3 గంటలకు వినాయక వ్రతకథ చదివి కథాక్షితలను భక్తులకు బహూకరించారు. స్వామివారికి ప్రత్యేకాలంకరణలు చేసి పంచ హారతులిచ్చారు. సాయంత్రం స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు. అయినవిల్లి సిద్ధివినాయకున్ని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ ఈవో అల్లు దుర్గాభవానీ స్వామివారి చిత్రపటాన్ని అందించారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, జేసీ టి.నిషాంతి, కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్, అమరావతి హైకోర్టు న్యాయమూర్తి ఎ.హరనాథశర్మ సిద్ధివినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు, ప్రత్యేక పుష్పాలంకరణ



అయినవిల్లి సిద్ధివినాయకునికి అభిషేకం చేస్తున్న దృశ్యం



కిటకిటలాడిన బిక్కవోలు

బిక్కవోలు, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి) : బిక్కవోలు భక్తజనంతో కిటకిటలాడింది. వినాయక చవితి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లు కిక్కిరిశాయి. చెవిలో చెబితే కోర్కెలు నెరవేర్చే బిక్కవోలులోని శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో బుధవారం ఉదయం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మీ దంపతులు కలశస్థాపన చేసి ఉత్సవాలు ప్రారంభించారు. అంతకు ముందు తెల్లవారుజామున తీర్థపుబిందె సేవ అనంతరం భక్తులకు స్వామి దర్శనాలు కల్పించారు. స్వామి దర్శనానికి 50 వేల మంది భక్తులు వచ్చారని ఉత్సవకమిటీ అధ్యక్షుడు చాగంటి సాయిబాబారెడ్డి తెలిపారు. తాపేశ్వరం సురుచి ఫుడ్స్ వారు 50 కిలోలు, జి.మామిడాడకు చెందిన రామకృష్ణారెడ్డి 30 కిలోల లడ్డూను స్వామి బహూకరించారు. బిక్కవోలు ఎస్ఐ వి. రవిచంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బహురూపుడు.. గణనాథుడు!



లక్ష్మీగణపతి స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కాకినాడ దిగుమర్తివారి వీధిలో లక్షా యాభై వేల గాజులతో తీర్చిదిద్దిన గణనాథుడు చవితి వేళ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. బుధవారం, గురువారం వేలాదిగా భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



పిఠాపురం మండలం చేబ్రోలు ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో కొబ్బరితాళ్లతో ఏర్పాటు చేసిన గణనాథుడు



రాజమండ్రి పుష్కరఘాట్ వద్ద నూలు దారాలతో తయారు చేయించిన 18 అడుగుల గణపతి విగ్రహం ఆకర్షణగా ఉంది.



పిఠాపురం జగ్గయ్యచెరువు కాలనీలో శివలింగాకారంలో ఏర్పాటు చేసిన లడ్డు



రాజమహేంద్రవరం లక్ష్మీవారపుపేటలో సిరిధాన్యాలతో గణపతి..



పెరవలి మండలం ముక్కామలలో గణపతిని బుధవారమే నిమజ్జనానికి తరలించారు.. ఉదయం విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం నుంచి ఊరేగింపు ఆరంభించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గణనాథుడికి ఉంచి ఊరేగించారు. గ్రామస్తులు స్వామి వెంట నడిచారు. బైబై గణేశా అంటూ వీడ్కోలు పలికారు.



పెద్దాపురం మండలం కాండ్రకోటలో ఏర్పాటు చేసిన 21 అడుగుల భారీ మట్టి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న నిర్వాహకులు

వైభవంగా రథోత్సవం

- ఘనంగా శ్రీపాదవల్లభుని జయంతి
- ముగిసిన సప్తాహ మహోత్సవాలు








ప్రత్యేక అలంకరణలో శ్రీపాదశ్రీవల్లభులు, దత్తాత్రేయస్వామి, నృసింహ సరస్వతులు, శ్రీపాదశ్రీవల్లభుని రథోత్సవంలో పాల్గొన్న జనసేన ఇన్‌చార్జి శ్రీనివాసరావు, ఈవో సౌజన్య, పాల్గొన్న భక్తులు

పిఠాపురం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): శ్రీపాద వల్లభుని జన్మస్థానంగా దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన పిఠాపురం పట్టణంలోని శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానంలో శ్రీపాదశ్రీవల్లభుల జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీపాదశ్రీ వల్లభులు, దత్తాత్రేయస్వామి, నృసింహసరస్వతులను పుష్పాలు, మారేడు దళాలతో విశేషంగా అలంకరించారు. మారేడుదళాలతో ప్రత్యేక పూజలు, పూలంగి సేవ, అభిషేకాలు జరిగాయి. మహాగణపతి పూజ, స్వామి దివ్యపాద పద్మములకు మహాన్యాసపూర్వక శత రుద్రాభిషేకం, సర్వపుష్ప పూజ, శ్రీసూక్త, పురుష సూక్తములతో సహస్ర నామార్చన, మంగళహారతి, వేద పారాయణ, రుత్విక్కులచే దత్త మూలమంత్ర అనుష్టానం, గురుచరిత్ర పారాయణ, శ్రీపాద శ్రీవల్లభ చరితామృత పారాయణం జరిగాయి. సాయంత్రం అగ్ని ప్రతిష్టాపన, దత్తమంత్ర హోమం, సాయంకాల అర్చన నిర్వహించారు. హోమానికి పూర్ణాహుతి జరిగింది. రాత్రి శ్రీపాదశ్రీవల్లభుల రథోత్సవాన్ని నిర్వహించారు. రథోత్సవాన్ని పిఠాపురం నియోజకవర్గ జనసేనపార్టీ పిఠాపుర నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు ప్రారంభించి పాల్గొన్నారు. రథోత్సవంతోపాటు పూజాది కార్యక్రమాల్లో మహారాష్ట్ర, గోవా, కర్నాటక, ఉభయ తెలుగురాష్ట్రాలు నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు. రథోత్సవంలో భాగంగా మహారాష్ట్ర భక్తుల నృత్యాలు, మిరువిట్లు గొలిపే బాణాసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులకు మహాన్నదానప్రసాద వితరణ జరిగింది. వారంరోజుల పాటు జరిగిన జయంతి ఉత్సవాలు ముగిశాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్‌సౌజన్య ఏర్పాట్లు పర్యవేక్షించారు.

జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వల్లూరి సూరిబాబు

- సెప్టెంబరు 5న బాధ్యత స్వీకరణ



సీఎం చంద్రబాబుతో వల్లూరి

సామర్లకోట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వల్లూరి సూర్యప్రకాశ రావు (సూరిబాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు జిల్లాలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సమావేశమయ్యారు. సుదీర్ఘకాలంగా అప్‌లాండ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న వల్లూరి సూరిబాబు గత పది నెలలుగా రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శిగానూ వ్యవహరిస్తున్నారు. బుధవారం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప స్వగృహంలో జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులలో కీలకమైన కొందరు ప్రతినిధులు ఎమ్మెల్యే చినరాజప్పతో సమావేశమయ్యారు. సదరు సమావేశంలో వల్లూరి సూరిబాబును అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు స్పష్టం చేశారు. వల్లూరి సూరిబాబును మెజార్టీ రైస్‌మిల్లర్లు ప్రతి పాదించడంతో ఎమ్మెల్యే చినరాజప్ప సంతృప్తి వ్యక్తం చేశారు. సెప్టెంబరు 5న కాకినాడలోజిల్లా అసోసియేషన్ కార్యాలయంలో భారీఎత్తున జరుపనున్న కార్యక్రమంలో వల్లూరి సూరిబాబు బాధ్యతలు స్వీకరించ నున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 115 రైస్‌మిల్లర్లు సెప్టెంబరు 5న నూతన అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

మెరుగైన సమాజం నిర్మాణంలో

యువత పాత్ర కీలకం

- జేఎన్టీయూకే ఉపకులపతి సీఎస్ఆర్కే ప్రసాద్
- పీఆర్‌లో విద్యార్థులకు ప్రజాస్వామ్యంపై అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న కాకినాడ జేఎన్టీయూ వీసీ సీఎస్ఆర్కే ప్రసాద్

కాకినాడరూరల్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మెరుగైన సమాజం నిర్మాణం, క్రియాత్మక ప్రజాస్వామ్యాన్ని నిర్మించడంలో యువత పాత్ర కీలకమని జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొఫెసర్ సీఎస్ఆర్కే. ప్రసాద్ అన్నారు. కాకినాడ పీఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల్లో మెరుగైన సమాజం కోసం పనిచేస్తున్న పౌరసంఘాలు, యూనివర్శిటీ ఆఫ్ డెమోక్రసీ ఫౌండేషన్, జన విజ్ఞాన వేదిక విద్యార్థులకు ప్రజాస్వామ్యంపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించినట్లు కళాశాల ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ హరిరామ్‌ప్రసాద్ తెలిపారు. కాకినాడ జేఎన్టీయూ ఉపకులపతి ప్రొఫెసర్ సీఎస్ఆర్కే. ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువ ఓటర్ల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయ శాస్త్రం విద్యార్థులకు సమాజం, ప్రజాస్వామ్యంలో ప్రస్తుత సవాళ్లను ప్రతిబింబించే అంశాలపై వ్యాసరచన, వక్తృత్వం, లఘుచిత్రం విభాగాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. మన ప్రజాస్వామ్యంలో ఉన్న ప్రస్తుత సవాళ్లను ప్రతిబింబించేలా కళాకారులు బుర్రకథను ప్రదర్శించారు. కార్యక్రమంలో యూనివర్శిటీ ఆఫ్ డెమోక్రసీ ఫౌండేషన్ ఛైర్మన్ జి.అబ్బయ్య, కార్యదర్శి ఆలపాటి శ్రీనివాస్, మెంటార్ కృష్ణమోహన్, ప్రసాద్, డాక్టర్ ఖలీఫా భాషా,సయ్యద్ సలార్, హరికిషన్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సంస్కృతి మనుగడకు..

భాషే ప్రధానం

- భావవ్యక్తీకరణకు మాతృభాషే ఆధారం
- నేడు తెలుగు భాషా దినోత్సవం

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మన తల్లిదండ్రులంత గొప్పది మన తెలుగు తల్లి భాష. ఆభాషను గౌరవించుకోవడం, కాపాడుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత. తెలుగు భాషకు తిక్కన నుంచి ఎర్రాప్రగడ వరకు-తెలుగు వాగ్గేయకారులు, కవులు మనకు అమూల్యమైన సాహిత్యాన్ని అందించారు. అన్నమయ్య, త్యాగరాజు, గురజాడ, శ్రీశ్రీవంటి మహనీయులు తెలుగుభాషను సాహిత్యం, గీతం, నాటకం ద్వారా అమరంగా నిలిపారు. ఆగస్టు 29న ప్రతిఏటా తెలుగుభాషా దినోత్సవం జరుపుకుంటాం. ఇది గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా జరుపుకోవడం ప్రత్యేకత. ఆయన భాషా ఉద్యమం ద్వారా తెలుగుభాషను సాధారణ ప్రజలకు చేరవేశారు. తెలుగు సాహిత్యాన్ని కాపాడుకునేందుకు జిల్లాలో కొన్ని సంస్థలు ఇప్పటికీ పనిచేస్తున్నాయి. సాహితీ స్రవంతి, ఆస్వాదన సాహితీ సమితి వంటి సంస్థల ద్వారా విద్యార్థులకు, ప్రజలకు తెలుగు సాహిత్యంపట్ల అవగాహన కల్పిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

సాహితీ సేవలో సాహితీ స్రవంతి



ఒక జాతి సంస్కృతినీ, ఔన్నత్యాన్ని తెలియజేయాలన్నా, ఒకరి భావాల్ని మరొకరికి చేరవేయాలన్నా భాషనుమించిన ఉపకరణం మరొకటిలేదు. పరాయిభాషలు ఎన్ని నేర్చుకున్నా, కన్నతల్లి వంటి మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. అనేక ఆటుపోట్లకు గురౌతున్న మన తెలుగుభాషను, సాహిత్యానికి జనజీవాలు నింపి కొంత వరకైనా మన భాషను, మన సాహిత్యాన్ని కాపాడుకోవాలని కాకినాడ సాహితీస్రవంతి సంస్థ ద్వారా ప్రతినెలా క్రమం తప్పకుండా పలు సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. పుస్తకావిష్కరణలు, ప్రముఖ కవుల జయంతులు, వర్ధంతులు, పుస్తక సమీక్షలూ వంటికి జరుపుతున్నాం. కళాశాలల విద్యార్థులకు కథ, కవిత్వంపై కార్యశాలలు(వర్క్‌షాప్) నిర్వహించి తెలుగు సాహిత్యంపై అవగాహన కల్పిస్తున్నాం.

-మార్ని జానకిరామచౌదరి,
సాహితీ స్రవంతి కాకినాడ నగర అధ్యక్షుడు

నర్సింగ్ సప్లిమెంటరీ పరీక్షల్లో గందరగోళం

జీజీహెచ్(కాకినాడ) ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) కాకినాడ జీజీహెచ్ అధికారుల ఆధ్వర్యంలో రంగరాయ వైద్య కళాశాలలో జరుగుతున్న నర్సింగ్ సప్లిమెంటరీ పరీక్షలో గురువారం గందరగోళం చోటుచేసుకుంది. అక్కడ కాపీయింగ్ జరుగుతుందంటూ కొంతమంది ప్రచారం చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆర్ఎంసీలో జీఎన్ఎం పరీక్షలు జరుగుతున్నా పరీక్షల నిర్వహణ బాధ్యతంతా జీజీహెచ్‌దే. పరీక్షల నిర్వహణలో పలు అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ చేస్తున్న ప్రచారాల ప్రభావం ఆర్ఎంసీ అధికారులపై పడింది. పరీక్షల బాధ్యతలు పర్యవేక్షిస్తున్న జీజీహెచ్ ఉన్నతాధికారులు కాపీయింగ్ వ్యవహారంపై స్పందించారు. అసలు సంబంధమేలేని రంగరాయ వైద్యకళాశాల అధికారులు పరీక్షల నిర్వహణ తమకు సంబంధం లేదని, కేవలం పరీక్షల నిర్వహణ కోసం రూమ్స్‌ను వినియోగించుకునేందుకు అనుమతులు మాత్రమే ఇచ్చామని వారు తెలిపారు.

అష్టజ్యోతిర్లింగాలకు ఆర్టీసీ బస్సు



అష్టజ్యోతిర్లింగాల యాత్ర బస్సును ప్రారంభిస్తున్న డీఎం కుమార్

రావులపాలెం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): రావులపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి అష్టజ్యోతిర్లింగాలు, పంచద్వారకులకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు గురువారం బయలుదేరి వెళ్లింది. ఈ బస్సును ఆర్టీసీ డీఎం కుమార్ ప్రారంభించారు. బసవకళ్యాణ్, తుల్జాపూర్, భీమశంకర్ జ్యోతిర్లింగం, పర్లి వైద్యనాథ్ జ్యోతిర్లింగం, షిడిరి, గృశ్నేశ్వర జ్యోతిర్లింగం, ఎల్లోరా, నాసిక్, త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగం, డాకోర్, నిష్కలంక మహాదేవ్, , బాగ్ధాన, సోమనాథ్ జ్యోతిర్లింగం, నాగేశ్వర్ జ్యోతిర్లింగం, ద్వారకా, భేట్ ద్వారకా, మేదేరా, నాథద్వార్, రాజ్యసమండ కంక్రోలి, ఉజ్జయిని మహాకాలేశ్వర్ జ్యోతిర్లింగం, ఓంకారేశ్వర జ్యోతిర్లింగం, ఏకవిరిక శక్తిపీఠం, బాసర పుణ్యక్షేత్రాల దర్శనం అనంతరం సెప్టెంబరు 11న రావులపాలెం చేరుతుందన్నారు. టిక్కెట్ ధర రూ.21వేలుగా నిర్ణయించారు.

వెయ్యి కోట్ల కుంకుమార్చన లక్ష్యంగా

మహాశక్తి యాగం

- ఐశ్వర్య రక్ష కంకణాల పంపిణీకి ఏర్పాట్లు
- సెప్టెంబరు 22 నుంచి అక్టోబర్ 3 వరకు యాగం
- స్వామి పరిపూర్ణానంద సరస్వతి



సర్పవరంజంక్షన్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): వెయ్యి కోట్ల కుంకుమార్చన లక్ష్యంగా కాకినాడ శ్రీపీఠంలో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 3వరకు మహాశక్తి యాగం-2025 నిర్వహించనున్నట్లు స్వామి పరిపూర్ణానంద సరస్వతి తెలిపారు. గురువారం కాకినాడ రూరల్ రమణయ్యపేట శ్రీపీఠం వ్యవస్థాపకుడు స్వామి పరిపూర్ణానంద సరస్వతి విలేకరులతో మాట్లాడారు. దేవీశరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా 11 రోజులపాటు జరిగే మహాశక్తి యాగంలో భాగంగా వంద కోట్ల కుంకుమార్చనలో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటామన్నారు. దసరాకు జరిగే మహాశక్తియాగంలో 300కోట్ల కుంకుమార్చనకు చారిత్రక ఘట్టానికి కాకినాడ శ్రీపీఠం వేదిక కాబోతుందన్నారు. వందకోట్ల కుంకు మార్చనతో పాటూ వారాహి, ప్రత్యంగిరా, బగళాముఖి, రాజశ్యామల, చండీ, సహస్ర రుద్ర మహారుద్రహోమాలన్నీ విశేష సంఖ్యలో నిర్వహించేందుకు ఆయా విభాగాల నిపుణుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మాతృమూర్తి స్వర్గీయ సంకల్పం మేరకు ఆమె దాచుకున్న సొమ్ముతో మహాశక్తి యాగంలో పాల్గొన్న భక్తులకు స్వచ్ఛమైన రాగితో తయారుచేసిన ఐశ్వర్య రక్ష కంకణం పంపిణీకి శ్రీకారం చుడతామన్నారు. దాతలు, భక్తుల సహకారంతో కోటి మందికి అమ్మవారి ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దేవీ శరన్నవ రాత్రుల్లో భాగంగా ఐశ్వర్యాంబిక అమ్మవారు పలురకాల దివ్య అలంకరణలతో భక్తులకు దర్శనమిస్తారన్నారు. ఈ మహాయజ్ఞంలో పాల్గొని వంద కోట్ల కుంకుమార్చన ఫలితంతో పాటూ ఐశ్వర్యాంబిక అమ్మకృపకు పాత్రులుకావాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ, ప్రైవేటు ఐ.టి.ఐ.ల్లో మూడో విడత కౌన్సెలింగ్

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి):కాకినాడ, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో గల ప్రభుత్వ ప్రైవేటు ఐ.టి.ఐ.ల్లో 2025-26కుగాను మూడో విడత కౌన్సెలింగ్ కోసం హాజరు కావాల్సిందిగా అభ్యర్థులను కాకినాడ ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్, కాకినాడ, కోనసీమ జిల్లాల కన్వీనర్ ఎం.వేణుగోపాల వర్మ కోరారు. ఏ ఐటీఐలో చేరాలనుకుంటున్నారో ఆ ఐటీఐలలో మూడో విడత రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయించుకున్న వారు తమ ఒరిజినల్ సర్టిఫికేట్స్, వెరిఫికేషన్ స్లిప్‌లను ఈనెల 29న, ప్రైవేట్ ఐటీఐలో అయితే ఈనెల 30న ఉదయం 8 గంటలకు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని వేణుగోపాలవర్మ తెలిపారు. వివరాలకు 08842348182/ 9440428182లో సంప్రదించాలి అన్నారు.

తర్జనభర్జన

- చేబ్రోలులో అర్ధరాత్రి వరకూ డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్
- సర్వర్‌లో సాంకేతిక సమస్యతో ఆలస్యం
- 1351 మందికి 1,029 అభ్యర్థులకే జనరేట్ అయిన కాల్‌లెటర్లు
- కొందరికి రాత్రి వరకూ జనరేట్ అయిన కాల్‌లెటర్లు
- అర్ధరాత్రి దాటినా కొనసాగుతున్న ప్రక్రియ
- నేడూ వెరిఫికేషన్ ..
- ఫిట్స్‌తో అస్వస్థతకు గురైన అభ్యర్థి



ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆరుబయట వేచియున్న అభ్యర్థుల బంధువులు, (ఇన్‌సెట్లో) ఆరునెలల చిన్నారితో వచ్చిన కొత్తపల్లికి చెందిన సౌజన్య

గొల్లప్రోలురూరల్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. సర్వర్‌లో సాంకేతిక సమస్యలతో సర్టిఫికెట్లు తనిఖీ, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ అధిక సమయం తీసుకుంటుండడంతో ప్రక్రియ ఆలస్యంగా సాగుతోంది. అర్ధరాత్రి దాటిన తర్వాత సర్టిఫికెట్ల పరిశీలనను అధికారులు కొనసాగిస్తున్నారు. శుక్రవారం ఈ ప్రక్రియ కొనసాగనున్నది. మెగా డీఎస్సీ 2025 మెరిట్‌లిస్ట్‌లో ఉండి కాల్‌లెటర్లు అందుకున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన అన్ని కేటగిరీల అభ్యర్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పక్రియ కోసం నియమించిన 25 ప్రత్యేక బృం దాలు ధృవీకరణపత్రాల తనిఖీ ప్రారంభించారు. గురువారం నాటికి అప్‌డేట్ అయిన సమాచారం ప్రకారం 1351 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లును ఈ బృందాలు పరిశీలించాల్సి ఉంది. అయితే గురువారం సాయంత్రం వరకూ 1029 మంది అభ్యర్థుల కాల్‌లెటర్లు మాత్రమే జనరేట్ అయ్యాయి. మిగిలిన వారికి కాల్‌లెటర్లు జనరేట్ కాలేదు. అయిదు బృందాలకు సంబంధించి ఒక్క కాల్‌లెటర్ జనరేట్ కాకపోవడంతో మిగిలిన 20 బృందాలే పరిశీలన పక్రియ చేపట్టాయి. ఉదయం 7 గంటలకే సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరుగుతున్న కళాశాల ప్రాంగణానికి అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులు, బంధువులు, సహాయకులతో కలిసి వచ్చారు పది గంటలకు వెరిఫికేషన్ పక్రియ ప్రారంభించారు. గురువారం కాల్ లెటర్లు అందుకున్న అభ్యర్థులు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల కల్లా హాజరుకావాలని డీఈవో తెలిపారు.

వెంటాడిన సాంకేతిక సమస్యలు

అభ్యర్థులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన సర్టిఫికెట్లును ఫిజకల్‌గా తీసుకువచ్చిన ఒరిజనల్ సర్టిఫికెట్లుతో సరిచూసి తనిఖీ అనంతరం వాటిని మరలా బృందాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా ఒకే సమయంలో పక్రియ జరుగుతున్న నేపథ్యంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్‌కు అధిక సమయం తీసుకుంది. అది కాక సర్వర్‌లో సాంకేతిక సమస్యలతో పక్రియ ఆలస్యంగా జరిగింది. రాత్రి 8గంటల వరకూ కేవలం 680మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయింది. అర్ధరాత్రి 12 గంటల దాటిన తర్వాత వెరిఫికేషన్ పక్రియను అధికారులు కొనసాగిస్తున్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ శుక్రవారం కొనసాగుతుందని విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ మువ్వా రామలింగం తెలిపారు. కాకినాడ డీఈవో పిల్లి రమేష్‌తో కలిసి పక్రియ జరుగుతున్న తీరుని ఆయన పరిశీలించారు. అందరి అభ్యర్థులకు కాల్‌లెటర్లు జనరేట్ అవుతాయని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని స్పష్టంచేశారు. సాయంత్రం నుంచే కొందరి అభ్యర్థులవి జనరేట్ అవుతున్నాయని తెలిపారు. వెరిఫికేషన్ పక్రియలో కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల డీఈవోలు, డీవైఈవోలు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. కాగా అభ్యర్థులు, వారి సహాయకులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో భోజనం, టిఫిన్ సదుపాయం కల్పించారు.

ఫిట్స్ వచ్చి అస్వస్థత

తూర్పుగోదావరి జిల్లా రంగంపేటకు చెందిన అభ్యర్థి దాదాజీ రూమ్ నెంబరు 17లో జరుగుతున్న సర్టిఫికెట్లు వెరిఫికేషన్ పక్రియకు హాజరయ్యారు. ఆ సమయంలో ఫిట్స్ వచ్చి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే తనిఖీబృందాల సభ్యులు వచ్చి ఇనుప తాళం చెవి పెట్టడంతో తేరుకున్నారు. అనంతరం అతను ఎస్జీటీ పోస్టుకు సంబంధించి సర్టిఫికెట్లు వెరిఫిషన్ చేయించుకున్నారు.

401వ ర్యాంకు వచ్చినా

కాకినాడకు చెందిన కొల్లు లావణ్యకు డీఎస్సీలో 401వ ర్యాంకు వచ్చి ఎస్జీటీ పోస్టుకు ఎంపికయ్యారు. అయితే ఈమెకు గురువారం సాయంత్రం వరకూ కాల్‌లెటరు జనరేట్ కాలేదు. దీనితో చేబ్రోలు వచ్చి ఇక్కడ విద్యాశాఖ ఉన్నతాధికారులను కలిసింది. రాత్రికి లేదా ఉదయానికి కాల్‌లెటర్ వస్తుందని, శుక్రవారం రావాలని అధికారులు సూచించారు.

చిన్నారులతో వచ్చి

డీఎస్సీకి ఎంపికైన పలువురు మహిళా అభ్యర్థులు ఏడాది లోపు చిన్నారులతో సర్టిఫికెట్లు వెరిఫికేషన్ పక్రియకు వచ్చారు. వీరికి భర్త లేదా, తల్లులు తోడుగా వచ్చారు. అధిక సమయం తీసుకోవడంతో చిన్నారులను ఊరుకోబెట్టడానికి ఇబ్బందులు పడ్డారు.

అంతర్ జిల్లాల దొంగల ముఠా అరెస్టు

- లారీల బ్యాటరీలు చోరీ చేస్తూ అమ్మకాలు
- 18 బ్యాటరీలు స్వాధీనం
- ఇద్దరు నిందితుల అరెస్టు



దొంగిలించిన బ్యాటరీలు, ముద్దాయిలతో ఆలమూరు పోలీసులు

ఆలమూరు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): పార్కు చేసిన ఉన్న లారీల బ్యాటరీలను దొంగిలించి అమ్మకాలు చేస్తున్న అంతర్ జిల్లాల దొంగల ముఠాను ఆలమూరు పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఆలమూరు ఎస్‌ఐ జి.నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆగస్టు 18న రాత్రి చొప్పెల్ల, జొన్నాడ ప్రాంతాలలో పార్కింగ్ చేసిన లారీల నుంచి 10 బ్యాటరీలు, అలాగే రావులపాలెం మండలం గోపాలపురంలో 4, జూలై నెలలో కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నాలుగు బ్యాటరీలు దొంగతనానికి గురికావడం జరిగింది. ఈమేరకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక టీంను తయారు చేసి విచారణ చేయగా ఎన్టీఆర్ జిల్లా చంద్రపాలెం మండలానికి చెందిన ఇరువురు ముద్దాయిలుగా గుర్తించి ఆమేరకు సీసీ కెమెరా ఆధారంగా వివరాలు సేకరించి స్పెషల్ టీం కృషితో ఇరువురు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందన్నారు. దీంతో వారు దొంగిలించిన 18 బ్యాటరీలు, తరలించిన వ్యాన్‌ను స్వాధీనం చేసుకుని చవల శ్రీనివాస్, వనపర్తి ఉదయకిరణ్ అనే ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వీరిపై ఆలమూరు, రావులపాలెం, కొత్తపేటలలో కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్‌ఐ నరేష్ వివరించారు. చోరీకి గురైన బ్యాటరీల సుమారు రూ.2.5 లక్షలు నిర్ధారించడం జరిగిందని బ్యాటరీలు లారీ యాజమాన్యులను అందించినట్లు ఆయన చెప్పారు. బ్యాటరీలు స్వాధీనం చేసుకోవడం, ముద్దాయిలను అదుపులోకి తీసుకోవడంతో కృషి చేసిన సిబ్బంది చిట్టిబాబు, మూర్తిను అభినందించారు. ముద్దాయిలను ఆలమూరు కోర్టులో హాజరుపరచగా ముద్దాయిలకు న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు చెప్పారు.

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

- ఐదుగురికి తీవ్ర గాయాలు
- మూలపేటలో వాలీబాల్ స్తంభం ఏర్పాటు చేస్తుండగా...



మృతిచెందిన ఏడిద చరణ్ (ఫైల్)

కొత్తపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): వాలీ బాల్ కోర్టులో ఇనుప స్తంభం ఏర్పాటు చేస్తుండగా సమీపంలో విద్యుత్ తీగలకు తగిలి షాక్‌కొట్టిన కొట్టిన సంఘటనలో యువకుడు మృతి చెందగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం మూలపేటలో బుధవారం చోటు చేసుకొంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వినాయక చవితి సందర్భంగా పాఠశాలలకు సెలవు కావడంతో మూలపేటకు చెందిన ఏడిద చరణ్ (19) వల్లూరి నగేష్, మడికి నిఖిల్, విష్ణు, రాజు కలిసి స్థానిక ఉన్నతపాఠశాల ఎదురుగా శివాలయం సమీ పంలో ఉన్న వాలీబాల్ కోర్టులో స్తంభం ఏర్పాటుచేసేందుకు సన్నాహాలు చేశారు. గొయ్యిలో స్తంభం నిలబెట్టేందుకు ఆరుగురు యువకులు ప్రయత్నం చేసేలోగా స్తంభం పక్కనే ఉన్న హైవోల్టేజి కరెంటు స్తంభంపై పడింది. దీంతో విద్యుత్‌షాక్‌తో చరణ్ (19) అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. నగేష్, నిఖిల్, విష్ణు,తేజ, రాజుకు తీవ్ర గాయాలవడంతో తొలుత పిఠాపురం జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ నుంచి అత్యవసర చికిత్స కోసం కాకినాడ జనరల్ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. కొత్తపల్లి ఎస్‌ఐ జీ. వెంకటేష్ సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

పెద్దాపురంలో లైన్‌మెన్..

- మరొకరికి తీవ్రగాయాలు



విద్యుదాఘాతంతో మృతిచెందిన రామకృష్ణ

పెద్దాపురం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతంతో లైన్‌మెన్ మృతి చెందగా, మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన పెద్దాపురంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలివి.. స్థానిక కొండయ్యపేటకు చెందిన కే. రామకృష్ణ స్థానిక పాశిల వీధిలో సహచరుడు చిన్నితో కలిసి విద్యుత్ మరమ్మతులు చేస్తున్నారు. ఈలోగా ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ ప్రసరించడంతో రామకృష్ణ షాక్‌కు గురయ్యాడు. ఇలాగా అతన్ని కాపాడే ప్రయత్నంలో చిన్నబాబుకు తీవ్ర గాయాలయ్యాలు. దీన్ని గమనించిన విద్యుత్ సిబ్బంది గాయపడినవారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అప్పటికే రామకృష్ణ మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. కాగా, చిన్నిబాబును మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు రిఫర్ చేశారు. కేవలం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందినట్టు మృతిడి బంధువులు ఆరోపించారు. ఈ విషయంపై సీఐ విజయం శంకర్ పర్యవేక్షణలో ఎస్‌ఐ మౌనిక కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం తాగడానికి డబ్బులివ్వలేదని..

తండ్రిపై తనయుడి దాడి

- తీవ్ర గాయంతో చికిత్స పొందుతూ మృతి
- ఉండ్రాజవరం మండలం దమ్మెన్నులో ఘటన



కొల్లి కృష్ణయ్య (ఫైల్)

ఉండ్రాజవరం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): తండ్రిపై తనయుడు దాడి చేసిన సంఘటన ఉండ్రాజవరం మండలం దమ్మెన్నులో బుధవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలివి.. గ్రామానికి చెందిన కొల్లి కృష్ణయ్య (65) గతంలో రిక్షా నడుపుతూ జీవనం సాగించేవాడు. ప్రస్తుతం వృద్ధాప్యం కారణంగా రిక్షా తొక్కలేక కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా, ఈయన భార్య కొన్నేళ్ల క్రితం మరణించింది. ఇతనికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వారందరికీ వివాహాలయ్యాయి. అయితే కృష్ణయ్య కూలి పనులకు వెళ్లిన డబ్బులతో మద్యం సేవించి వస్తూ స్థానిక కమ్యూనిటీ హాలు వద్ద న్యూసెన్స్ చేస్తున్నాడని, దీంతో తమ పరువుపోతుందని కొడుకు సుధాకర్ తరచూ తండ్రిని మందలించేవాడు. కాగా, మంగళవారమూ అదే కమ్యూనిటీ హాలు వద్ద తండ్రి ఉండటాన్ని గమనించి కొడుకు సుధాకర్ మద్యం తాగడానికి తనకు డబ్బులు కావాలని అడగ్గా, ఇవ్వకపోవడంతో కాలితో తన్ని కర్రతో తలపై కొట్టడంతో కృష్ణయ్యకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో ఆయన్ని తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ నుంచి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం ఏలూరు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం రాత్రి కృష్ణయ్య మరణించాడు. మృతుడు కుమారుడు కొల్లి నాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉండ్రాజవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మళ్లీ పెరుగుతోంది..

- ఉధృతమవుతున్న గోదావరి
- ధవళేశ్వరం వద్ద నేటి సాయంత్రానికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం



ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి

ధవళేశ్వరం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): కొద్ది రోజుల క్రితం ఉప్పొంగి ప్రవహించి ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహించిన గోదావరి మళ్లీ ఉధృతమవుతోంది. అల్ప పీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాణహిత, ఇంద్రావతి, తాలిపేరు, శబరి నుంచి వరద ప్రవాహం గోదావరిలో కలుస్తూ ఉండడంతో ధవళేశ్వరం వద్ద గోదావరి వరద పెరుగుతోంది.దీంతో కాటన్ బ్యారేజ్ మొత్తం గేట్లను 1.5మీటర్ల మేర పైకి ఎత్తి 5,15,938 క్యూసెక్కులను సముద్రంలోకి వదిలివేస్తూ గోదావరి బేసిన్‌ను ఖాళీ చేస్తున్నారు. దీంతో ధవళేశ్వరం వద్ద గురువారం సాయంత్రానికి నీటి మట్టం 10.40 అడుగులగా నమోదయింది. ఎగువ నుంచి వచ్చే వరద ప్రవాహా న్ని అంచనా వేస్తూ శు క్రవారం సాయంత్రాని కి ధవళేశ్వరం వద్ద నీ టి మట్టం మొదటి ప్ర మాద హెచ్చరిక స్థా యికి చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.భద్రాచలం వద్ద క్రమంగా పెరుగుతున్న నీటి మట్టం సాయంత్రానికి 38.60 అడుగులకు చేరుకుంది.

నిలిచిన రాకపోకలు

చింతూరు/వీఆర్ పురం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ఎడతెరపి లేని వర్షాల ప్రభావంతో శబరి, గోదావరి, సీలేరు నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చింతూరు వద్ద గురువారం రాత్రి 7గంటలకు శబరి 36 అడుగుల మేర ప్రవహిస్తోంది. అదే దశలో భద్రాచలం వద్ద గోదావరి 38.60 అడుగుల మేర ప్రవహిస్తోంది.దీంతో మన రాష్ట్రం మీదుగా ఛత్తీస్‌గఢ్, ఒడిస్సాలకు వెళ్లే రహదారులు మూసుకపోయాయి. ఒడిస్సాకు వెళ్లే 326వ నెంబరు జాతీయ రహదారిపై చింతూరు మండలం, నిమ్మలగూడెం-కుయుగూరుల నడమ రహదారి పూర్తిగా ముంపునకు గురైంది. ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లే 30నంబరు జాతీయ రహదారిపై ఎర్రబోరు పరిసర ప్రాంతంలో రహదారిపై వరద నీరు చేరుకుంది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. చీకటివాగు, సోకిలే రు వాగుల్లో భారీగా వరద నీరు చేరడంతో చింతూరు వరరాచమంద్రపురం మండలాల నడుమ రాకపోకలు నిలిచిపోయాయి. కల్లేరు, ముకునూరు, ఏజీ కోడేరు, రామన్నపాలెం, పెద్ద సీతనపల్లి పంచాయతీల గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. దీంతో ఆ ప్రాంత వాసులు నిత్యావసర వస్తువుల కోసం అవస్థలు పడుతున్నారు. శబరి ఉధృతి గురువారం ఉదయం నుంచి కాస్త తగ్గుముఖం పట్టినప్పటికీ కూనవరం వద్ద గోదావరి నది ఎగపోటుని వ్వడంతో ఆ ప్రభావం లోతట్టు ప్రాంతాలపై పడింది. కాగా అధికారులను అప్రమత్తం చేశామని చింతూరు పీవో శుభం నొక్వాల్ పేర్కొ న్నారు. వీఆర్ పురం మండలంలోని చింతూరు, వీఆర్ పురం మండలాల ప్రధాన రహదారులపై వరదనీరు చేరడంతో మండల కేంద్రానికి రాకపోకలు నిలిచాయి. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 39 అడుగులకు చేరుకుంది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వారం రోజుల వ్యవధిలో గోదావరి వరదలు రెండో సారి రావడంతో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



చింతరేవుపల్లి-కన్నాయిగూడెం రోడ్డుపైకి చేరిన వరదనీరు




నిమ్మలగూడెం-కుయుగూరు హైవేపై వరదలో చిక్కుకున్న లారీ



నిమ్మలగూడెం-కుయుగూరు హైవేపై వరద నీరు

కలప కోసం..



కూనవరం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): శబరి నది ఉప్పొంగిన ప్రతిసారి ఆ నదిలో నుంచి విలువైన కలప కొ ట్టుకు వస్తుంది. దానిని పట్టుకోవడానికి ప్రతిసారి ఇక్కడ యువత పెద్ద సాహసమే చేస్తారు. శబరి బ్రిడ్జి పైనుంచి (సుమారు 40 అడుగుల ఎత్తు) ఒకేసారి దూకేస్తారు. నదిలో కొట్టుకుపోతున్న కలపను ఆమాంతం పట్టేస్తారు. సుమారు ఐదు కిలోమీటర్లు నదిలో ఈదుతూ వాటిని ఒడ్డుకు తీసుకొస్తారు.

గోదావరిలో వృద్ధుడి గల్లంతు!

పోలీసుల ముమ్మర గాలింపు చర్యలు





కేదార్లంక నదిలో గాలిస్తున్న ఎన్‌డీఆర్‌ఎఫ్, పోలీసులు, చిట్టియ్య(ఫైల్)

కపిలేశ్వరపురం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం కేదార్లంక పంచాయతీ శివా రు వీధివారి లంకకు చెందిన పల్లి చిట్టియ్య (65) బుధవారం తాతపూడి లంకకు వెళ్లి తిరిగి రాలేదు. గోదావరిలో పడి గల్లంతై ఉండవచ్చని స్థానికుల నుంచి అనుమానం వ్యక్తమవుతోంది. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. గల్లంతైన వ్యక్తి కోసం నదిలో ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందంతో కలిసి రెవెన్యూ, పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. రామచంద్రపురం ఎస్‌డీపీవో రఘువీర్ పర్యవేక్షణలో ట్రైనీ డీఎస్పీ ప్రదీప్తి, మండపేట రూరల్ సీఐ దొరరాజు, అంగర ఎస్‌ఐ హరీష్‌కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్, గోదావరి తొగరపాయవద్ద గాలింపు చర్యల్లో పాల్గొన్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో గాలింపు కష్టతరంగా మారిందని పోలీసులు తెలిపారు. దీనికి సంబంధించి ఏమైనా ఆచూకీ తెలిసిన వారు అంగర ఎస్‌ఐ సెల్ 9440900770, మండపేట సీఐ సెల్ 9440796537 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

మహిళలే టార్గెట్..

- అంతర్ జిల్లాల చైన్ స్నాచింగ్ ముఠా గుట్టురట్టు
- రూ.17 లక్షల బంగారం స్వాధీనం
- 6 కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్టు




వివరాలు వెల్లడిస్తున్న రాజోలు సీఐ నరేష్‌కుమార్


రాజోలు, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మహిళల మెడలో గొలుసులు లాక్కుని వెళుతున్న అంతర్‌జిల్లాల చైన్ స్నాచింగ్ ముఠాను రాజోలు పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి రూ.17.30 లక్షల విలువచేసే 171 గ్రాముల బంగారం, 200 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని రాజోలు సీఐ టీవీ నరేష్‌కుమార్ తెలిపారు.రాజోలు పోలీసు సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం క్రైమ్ సీఐ ఎం.గజేంద్రకుమార్, రాజోలు సీఐ టీవీ నరేష్‌కుమార్, ఎస్‌ఐ బి.రాజేష్‌కుమార్, సిబ్బంది బుధవారం రాజోలు మండలం శివకోటి వై.జంక్షన్ వద్ద ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం టౌన్‌కు చెందిన పి.పాండురంగారావు, ఏలూరు జిల్లా కలిదిండి మండల కలిదిండి గ్రామానికి చెందిన ఎల్.మురళీకృష్ణను చైన్ స్నాచింగ్ కేసులో అరెస్టు చేశామని తెలిపారు. పాండురంగారావు భీమవరంలో అమృత పేరు మీదుగా టిఫిన్ సెంటర్ నడుపుతూ పేకాట, క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడి వ్యాపారంలో వచ్చే సంపాదన సరిపోక అప్పుల పాలయ్యాడు. సులభంగా డబ్బు సంపాదించాలని చైన్ స్నాచింగ్, ఇతర దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. పాండురంగారావుపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏలూరు జిల్లాలో ఆరుకు పైగా దొంగతనాల కేసులు ఉన్నాయి. మురళీకృష్ణ.. కలిదిండిలోని సినీ ఆర్కెస్ట్రాలో ప్యాడ్స్ కొడుతూ జీవనం సాగిస్తున్నాడు. కొవిడ్ సమయంలో ఆర్కెస్ట్రాలో ప్రోగ్రాంలు లేక పాండురంగారావు హోటల్‌లో మూడేళ్లు పనిచేశాడు. ఆ సమయంలో పాండురంగతో కలిసి మద్యం పేకాటలకు అలవాటు పడ్డాడు. సంపాదన సరిపోకపోవడంతో అప్పులు చేయడంతో సులభంగా డబ్బు సంపాదించాలనే పాండురంగతో కలిసి చైన్ స్నాచింగ్, ఇతర దొంగతనాలు చేశాడు. చోరీ కేసులను ఛేదించడంలో కృషి చేసిన క్రైమ్ సీఐ, స్థానిక సీఐ వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ కృష్ణారావు అభినందించారు.

ఇద్దరు దొంగలు అరెస్టు

- ధర్మవరం చోరీ ఘటనలో రూ.6.3 లక్షల బంగారు ఆభరణాలు స్వాధీనం
- పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీహరిరాజు, చోరీ సొత్తు



ప్రత్తిపాడు, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో జరిగిన చోరీ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, రూ.6.3 లక్షలు విలువలైన 23 తులాల బంగారం, 90 గ్రాముల వెండిని పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం సాయంత్రం ప్రత్తిపాడు పోలీస్‌స్టేషన్ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ డి.శ్రీహరిరాజు వెల్లడించారు.రాజమహేంద్రవరంలోని భవానీపురం క్వారీ సెంటర్‌కు చెందిన కొవ్వూరి సునీల్, రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడు గ్రామానికి చెందిన మోర్తా దీవెన రాజు.. ఈ నెల 21న రాజమహేంద్రవరం నుంచి గంటకు రూ.250 అద్దెకు బైక్ తీసుకున్నారు. ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం వెళ్లి స్థానిక జగనన్న కాలనీలో గాలి తలుపులయ్య పగటిపూట ఇంట్లోకి చొరబడి 247 గ్రాముల బంగారు, 90 గ్రాముల వెండి, 3 గ్రాముల ప్లాటినం ఉంగరాలను అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. చోరీకి ముందు ఇంటి పరిసరాల్లో రెక్కీ నిర్వహించడం, తదనంతరం ముసుగులు ధరించి ఇద్దరు చోరీకి పాల్పడడం తలుపులయ్య ఇంటి పరిసరాల్లోని సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. గురువారం ఇద్దరు వ్యక్తులు ప్రత్తిపాడు పాదాలమ్మ ఆలయం వద్ద అనుమానాస్పద రీతిలో తిరుగుతుండగా సీఐ బి.సూర్య అప్పారావు, ఎస్‌ఐ లక్ష్మీకాంతం అదుపులోకి తీసుకుని విచారించగా ధర్మవరం జగన్న కాలనీలో చోరీకి పాల్పడిన విషయం బయట పెట్టారని డీఎస్పీ శ్రీహరిరాజు తెలిపారు. అలాగే చోరీకి ఉపయోగించిన బైక్‌తో పాటు ఐరన్ కటింగ్ మిషన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితుల్లో ఒకరు మైనర్ అని పేర్కొన్నారు. 45 గంటల వ్యవధిలో చోరీని ఛేదించిన సీఐ సూర్య అప్పారావు, ఎస్.లక్ష్మీకాంతంతో పాటు ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఎస్పీ బిందుమాధవ్, డీఎస్పీ శ్రీహరిరాజు అభినందించారు. నేరాల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకంగా మారిన దృష్ట్యా ఇళ్ల వద్ద, వ్యాపారులతో పాటు, దేవాలయాలు ఇతర సంస్థల వద్ద వాటిని నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ చెప్పారు.

విద్యార్థిపై దాడిలో కేసు నమోదు

ఇద్దరు అరెస్ట్.. జువైనల్ కోర్టుకు బాలురు

రాజమహేంద్రవరం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మోరంపూడిలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో పదో తరగతి విద్యార్థిపై దాడి ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు. బొమ్మూరు సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. స్కూల్‌లోని తన సహచర విద్యార్థులు సీసీ కెమెరాలను తొలగించి తమ వద్ద దాచుకున్న విషయాన్ని ఓ విద్యార్థి ప్రిన్సిపాల్‌కి చెప్పాడు. దీంతో అతడిని చంపాలనే ఉద్దేశంతో ఆ ఇద్దరు విద్యార్థులు కర్రలతో కొట్టి, ఐరన్ బాక్స్‌ని వేడి చేసి శరీరంపై పలుచోట్ల గాయాలు చేశారు. దీనిపై ఆ ఇద్దరు విద్యార్థులను జువైనల్ కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు. ప్రిన్సిపాల్ గుట్టుపల్లి మధుసూదన్, హాస్టల్ ఫ్లోర్ ఇన్‌చార్జి పల్లి దామోదర్‌ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు.

మహాలక్ష్మమ్మకి గోదావరి స్నానం

తాళ్లరేవు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): కోరింగ పంచాయతీ పరిధి చిన బొడ్డువెంకటాయపాలెంలో ఉన్న మహాలక్ష్మమ్మవారి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం గ్రామపెద్దలు, గ్రామస్థుల ఆధ్వర్యంలో అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువెళ్లి గోదావరి స్నానం చేయించారు. అనంతరం అమ్మవార్లను గుడిలో ప్రతిష్ఠించి విగ్రహాలను అలంకరించారు. వారం రోజులపాటు అమ్మవారు ఉత్సవాలు జరుగుతాయని గ్రామపెద్దలు పేర్కొన్నారు.

వైభవంగా జైగణేష్ గ్రామోత్సవం

- ఘనంగా ప్రారంభమైన చవితి వేడుకలు
- ఊరూవాడా గణనాథుడి నామస్మరణే
- దర్శనానికి బారులు తీరిన భక్తులు


పిఠాపురంలో జైగణేష్‌స్వామి పట్టువస్త్రాలు సమర్పించేందుకు తీసుకువస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం పట్టణంలోని కోటగుమ్మం సెంటర్‌లో ఉన్న జైగణేష్ స్వామి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. గణేష్ మాల ధరించిన భక్తులు గ్రామోత్సవంలో పాల్గొన్నారు. గ్రామోత్సవాన్ని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ప్రారంభించి పల్లకీ మోశారు. గణనాథుడి నామస్మరణతో పురవీధులు మార్మోగాయి. అంతకు ముందు వినాయకచవితి సందర్భంగా తెల్లవారుజామున జైగణేష్ స్వామికి సంకల్పం, మహన్యాస పారాయణ, విఘ్నేశ్వర పూజ, 11 ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అన్నవరం దేవస్థానం తరఫున ఆలయ అధికారులు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు తదితరులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వీటిని స్వామికి అలంకరించారు. ఆలయ అర్చకులు మైలవరపు రామకృష్ణ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జైగణేష్‌స్వామిని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు గణేష్ భక్తు లు, ఈవో నున్న శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో కొలువైన గణనాథులు

ఊరువాడా అంతా పండుగ వాతావరణం గణనాథుని నామస్మరణే ఎక్కడిక్కడ ప్రధాన కూడళ్లతోపాటు వీధులు, ఇళ్లలో ఆదిదేవుడికి ప్ర జలు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. వినాయక మందిరాలను సర్వాంగ సుందరంగా అలంకరించి, పాలవెల్లువలు కట్టి సంప్రదాయబద్ధంగా వినాయకుడికి పూజలు చేశారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్లు, వీధుల్లో గణనాథులు కొలువుదీరారు. చవితిని పురస్కరించుకుని వీధుల్లో ఉన్న స్థానిక కమిటీల ఆధ్వర్యంలో విగ్రహాలను ఏర్పాటు చేశారు. పట్టణంలోని చిట్టోడితోట, వెలంపేట, మోహన్‌నగర్, జగ్గయ్యచెరువు కాలనీ, తారకరామనగర్, మంగాయామ్మరావు పేట, డ్రైవర్స్‌కాలనీ, మిరపకాయల వీధి, కోటవారివీధి, అగ్రహారం, గాలిగంగాలమ్మగుడి వీధి, పాతబస్టాండు, డ్రైవర్స్‌కాలనీ, కుంతీమాధవస్వామి కోనేరు, గుట్ల వీధి, కత్తులగూడెం, యానాదుల కాలనీ, సీతయ్యగారితోట సహా పట్టణంలోని అన్ని వీధుల్లోనూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిళ్లలో నిలిపిన వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భారీగా ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మందిరాలవద్ద భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. పిఠాపురం పాదగయ క్షేత్రంలోని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. పుర వీధుల్లో చింతామణి గణపతి పల్లకిసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం, జనసేన పార్టీ కార్యాలయాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావులు పూజా కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పిఠాపురం రూరల్: కోలంక, బి.ప్రత్తిపాడు, భోగాపురం, రాపర్తి, రాయవరం తదితర గ్రామాల్లో కొలువదీరిన గణనాథులకి ప్రజలు పూజలు నిర్వహించారు.

గొల్లప్రోలు(ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు పట్టణంలోని ఈబీసీ కాలనీ, కరణంగారితోట, రాయవరం రోడ్డు, కొత్తపేట, శివాలయంవీధి, మార్కండేయపురం, దేవినగరం, కంకరరేవ డ్డు, పాపయ్యచావిడి వీధి సహా పలు ప్రాంతాల్లో వినాయక విగ్రహాలు నెలకొల్పారు. ఈబీసీ కాలనీలో తాటిపర్తి రోడ్డులో ఏర్పాటుచేసిన పసుపు కొమ్ముల వినాయకుడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉమారామలింగేశ్వరస్వామి దేవస్థానంలోని వినాయక ఆలయంలో భక్తులు దర్శనానికి బారులు తీరారు.

గొల్లప్రోలురూరల్(ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలు, తాటిపర్తి, దుర్గాడ, మల్లవరం, వన్నెపూడి, కొడవలి, చినజగ్గంపేట, చెందుర్తి తదితర గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చేబ్రోలు ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కొబ్బరి పీచు, తాళ్లతో వినాయకుడిని తయారు చేసి కొలువుదీర్చారు.

పెద్దాపురం,(ఆంధ్రజ్యోతి): పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో బుధవారం నిర్వహించుకున్నారు. వాడవాడలా ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు, భారీ సెట్టింగ్‌లు, మండపాల్లో గణనాథులు కొలువుదీరారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిరాహకులు ఏర్పాటు చేశారు.


వినాయకుడికి పూజలు చేస్తున్న సమితి సభ్యులు

సర్పవరం జంక్షన్,(ఆంధ్రజ్యోతి): వాడవాడలా గణపతి నామస్మరణతో భక్తులు పులకించిపోయారు. కాకినాడరూరల్ మండలంలో బుధవారం వినాయక చవితి నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీల ఆధ్వర్యాన సుమారు 250కిపైగా ప్రత్యేక మండపాల్లో ఏర్పాటు చేశారు. తిమ్మాపురం లో మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో 25ఏళ్లగా నిర్వహిస్తున్న గణపతి మహోత్సవాల్లో ఎమ్మెల్యే పంతం నానాజీ స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అచ్చంపేట సెంటర్‌లో శ్రీలక్ష్మీ గణపతి ఆటో ఓనర్స్‌అండ్ డ్రైవర్స్ సంఘం అధ్యక్షుడు ఎలుగంటి రాజా, సర్పవ రం జంక్షన్‌లో దుర్గామినీ గూడ్స్, ఏపీఐఐసీకాలనీ, పండూరు, రమణయ్యపేట, గొడారిగుంట, పండూరు, వాకలపూడి, వలసపాకల గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో భక్తులు పాల్గొన్నారు.

కొత్తపల్లి(ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కొత్తపల్లి పోలమ్మగుమ్మంసెంటర్లో 40వ గణేష్‌వార్షికోత్సవం సందర్భంగా ప్రతిష్ఠించిన వినాయకుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వాకతిప్ప, కుతుకుడుమిల్లి, రవీంద్రపు రం, ఉప్పాడ, మూలపేట, నాగులాపల్లి, గోర్స, కొమరగిరి కోనపాపపేట, శ్రీరాంపురం గ్రామాల్లో వినాయకచవితి ఉత్సవాలను నిర్వహించారు.

కరప,(ఆంధ్రజ్యోతి): మండలంలోని 23 గ్రామాల పరిధిలో 200 పైచిలుకు మండపాల్లో ఏర్పాటుచేసిన గణనాథుడికి పండితులు, పురోహితులు ప్రాణ ప్రతిష్ఠచేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భజన, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. వేళంగి నిత్యానందపురం, మార్కెట్‌సెంటర్లలో భారీ విద్యుత్ సెట్టింగ్‌లను పెట్టి చేసిన గణపతి పూజలు హైలైట్‌గా నిలిచాయి. కరప మెరకవీధి రామాలయం వద్ద ఏర్పాటుచేసిన ఆరడుగుల మట్టి వినాయకుడు పలువురిని ఆకర్షించింది.


సామర్లకోట చవితి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే చినరాజప్ప

ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట(ఆంధ్రజ్యోతి): సామర్లకోట మండలంలోనూ, పట్టణంలోనూ బుధవారం భక్తిశ్రద్ధలతో పండుగను ఘనంగా జరుపుకున్నారు. సామర్లకోటలో పురాతన కుమారరామ భీమేశ్వరాలయంతోపాటూ పలు చవితి పందిళ్లలోనూ భారీఎత్తున ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాలకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సామర్లకోట మెహెర్ కాంప్లెక్స్‌లో లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేదాశీస్సులతో ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, జనసేన పార్టీ నేతలతో కలిసి పట్టణంలోని గణపతినగరం, తదితర ప్రాంతాలలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల వేడుకలలో పాల్గొన్నారు. పట్టణంలోని స్టేషన్ సెంటర్, గడియార స్థంభం సెంటర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ఉత్సవ పందిళ్లలో గణపతులను ఎమ్మెల్యే చినరాజప్ప దర్శించారు. పురాతన ప్రసిద్ధి పొందిన సామర్లకోట కుమార రామభీమేశ్వరాలయంలో ఆలయ కార్యనిర్వ హణాధికారి బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో బుధవారం పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు సోమేశ్వర శర్మ, చెరుకూరి రాంబాబు, రాజగోపాలశర్మ, అంజిబాబు, వెంకన్న, వినయ్ వేదమంత్రో చ్చారణల మధ్య గణపతికి పంచద్రవ్యములతో అభిషేకించారు.

టన్ను బెల్లంతో వినాయక ప్రతిమ

కార్పొరేషన్(కాకినాడ),(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి సందర్భంగా నగరంలోని భానుగుడి జంక్షన్‌వద్ద టన్ను బెల్లంతో తయారుచేసిన వినాయక ప్రతిమను ఎనిమిరెడ్డి మాలకొండయ్య, దువ్వూరి సుబ్రహ్మణ్యం, దూసర్లపూడి రమణ రాజు, చిట్నీడి శ్రీనివాస్, గట్టి సత్యనారాయణలతో కూడిన ప్రతినిధుల బృందం గణపతి భక్త బృందం ఆహ్వానం మేరకు మంగళవారం నగర గణేశ ఉత్సవ సమితి సభ్యులు సందర్శించి, దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు. రంబాల వెంకటేశ్వరరావు, కండాల రవీంద్రనాధ్, జీవీఎస్ శర్మ పాల్గొన్నారు.


తిమ్మాపురంలో వినాయకస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పంతం నానాజీ


కరప మెరకవీధి రామాలయం వద్ద పూజలందుకుంటున్న మట్టి వినాయకుడు

నాసిరకంగా అభివృద్ధి పనులు

- వాటికి మళ్లీ నిధుల కేటాయింపులా
- గొల్లప్రోలు నగరపంచాయతీ సమావేశంలో కౌన్సిలర్ల ఆగ్రహం

గొల్లప్రోలు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులు నాసిరకంగా నిర్వహిస్తున్నారని, నాణ్యత ఉండటంలేదని పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు వాటికి మరమ్మతులు పేరిట నిధులు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. గొల్లప్రోలు నగరపంచాయతీ కార్యాలయంలో గురువారం చైర్‌పర్సన్ గంధ్రేటి మంగతాయారు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ కౌన్సిలర్ గుళ్ల సుబ్బారావు మాట్లాడుతూ అన్న క్యాంటీన్ నిర్మించిన కొద్ది రోజులకే స్లాబు కారిపోవడంతోపాటు పలు నాణ్యతా లోపాలు వెలుగుచూశాయన్నారు. ఇప్పుడు దానికి మరమ్మతులు పేరిట రూ.2.20లక్షలు కేటాయించడం ఎంతవరకూ సమంజసమని అధికారులను నిలదీశారు. స్లాబు లీకులు, నాణ్యతా లోపాలపై విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశా రు. మరో కౌన్సిలర్ గంటా అప్పలస్వామి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న, ఇటీవల జరిగిన సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని ఆరోపించారు. నిబంధనల ప్రకారం మెటీరియల్ వినియోగంచడం లేదని తెలిపారు. దీనిపై కమిషనరు నామ కనకారావు స్పందిస్తూ రోడ్ల నిర్మాణాలను క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీ చేసిన తర్వాతే బిల్లులు మంజూరు చేస్తామని తెలిపారు. రంగప్పచెరువు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ మైనం భవానీరాజా కోరారు. సమావేశంలో వైస్‌చైర్మన్లు తెడ్లపు అలేఖ్యరాణి, గంధం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలి

- కాకినాడ కలెక్టరేట్ ఎదుట వామపక్షాల ధర్నా

కలెక్టరేట్(కాకినాడ),ఆగస్టు28(ఆంధ్ర జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న విద్యుత్‌చార్జీల భారాలకు వ్యతిరేకంగా విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పోరాడతామని వామపక్ష పార్టీల నాయకులు కాకినాడ కలెక్టరేట్ ఎదుట ప్రతిజ్ఞచేసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా 2000లో హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో జరిగిన విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బోడకొండ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ జిల్లా కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ జిల్లా నాయకులు గొడుగు సత్యనారాయణ, సీపీఎం కాకినాడ నగర కన్వీనర్ పలివెల వీరబాబు, ఏపీ రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబులు మాట్లాడుతూ 2000 లో అప్పటి సీఎం చంద్రబాబు ఏపీ రాష్ట్రాన్ని ప్రపంచ బ్యాంకు ప్రయోగశాలగా మార్చి ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని వేసినప్పుడు వామపక్షాలు పోరాటాలు చేశాయన్నారు. ప్రస్తుతం అదేతరహాలో వేస్తున్న చార్జీలకు వ్యతిరేకంగా పోరాటాల చేయాలని ప్రతిజ్ఞ చేశామన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)జిల్లా నాయకులు నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, సీపీఐ నగర కార్యదర్శి ఆదినారాయణ, మహిళా సమాఖ్య కార్యదర్శి భవాని, సాయి, రాఘవులు, ఆదినారాయణమూర్తి, చంటి, లోకాంబిక తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా పోరాడుదాం

పెద్దాపురం,(ఆంధ్రజ్యోతి): పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరులు రామకృష్ణ విష్ణువర్ధన్‌రెడ్డి బాలస్వామి స్ఫూర్తితో పోరాడటానికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సూరిబాబు పిలుపునిచ్చారు.

విద్యుత్ సంస్కరణలతో మోయలేని భారం

కరప(ఆంధ్రజ్యోతి): కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలతో సామాన్య ప్రజలపై మోయలేని విద్యుత్ భారం పడుతుందని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సీహెచ్.రమణి పేర్కొన్నారు. కరపమండలం పెనుగుదురులో గురువారం విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సవరణ జీవోను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా అమలుచేయడాన్ని ఆమె ఖండించారు. ఐద్వా నాయకులు నూకరత్నం, విమల, రమాదేవి, డి.శారాబిన్, డి.మాధవి, వారా మంగ, డి.రాణి, వి.కావ్యలు పాల్గొన్నారు.

సముద్రంలో బొగ్గు సొరను కాపాడండి



మట్లపాలెంలో బొగ్గుసొరపై ప్రచారం చేస్తున్న అటవీశాఖ అధికారులు

తాళ్లరేవు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): సముద్రంలో బొగ్గుసొర చేపను మత్స్యకారులంతా కాపాడాలని అటవీశాఖ అధికారులు మత్స్యకారులకు అవగాహన కల్పించారు. గురువారం మట్లపాలెం, ఉప్పలంక, ఏటిమొగ గ్రామాల్లో బొగ్గుసొర వారోత్సవాల్లో భాగంగా మత్స్యకారులకు బొగ్గుసొరపై రేంజర్ ఆఫీసర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు వివరించారు. మత్స్యకారులంతా వేట సమయంలో వలలకు పడే బొగ్గుసొరను ఒడ్డున పారేయకుండా తిరిగి సముద్రంలో వదిలేయాలని కోరారు. కార్యక్రమంలో అటవీశాఖాధికారులు సిద్ధార్థ, ధనుంజయ్, మహేష్, గోపి, సంధ్యారాణి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సామర్లకోట, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): సామర్లకోట విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 11కెవీపీడీఎస్‌ఏ ఫీడర్లు లైన్ల మరామ్మతులలో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ కార్యనిర్వాహక ఇంజనీరు ఏవీఎస్ఎస్. ప్రభాకర్ తెలిపారు. వెంకటకృష్ణరాయపురం, ఉండూరులలో విద్యుత్ సరఫరా నిలుపుదల ఉంటుందని ఆయన అన్నారు.

'శ్రీ ప్రకాష్'లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం


ప్రవచనకర్త అపరాలను సత్కరిస్తున్న శ్రీ ప్రకాష్ పాఠశాల డైరెక్టర్ విజయ్ ప్రకాష్

పెద్దాపురం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి):స్థానిక రామారావుపేటలో గల శ్రీ ప్రకాష్ సీనర్జీ పాఠశాలలో ప్రథమ భారతీయ భాషా శాస్త్రవేత్త, తెలుగు వెలుగు గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి సందర్భంగా మాతృ భాషా దినోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ద్విశత అవధాని, ప్రముఖ ప్రవచనకర్త బి.అపర్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృమూర్తిపై ఎంత ప్రేమ చూపిస్తామో అలాగే మాతృభాషపై కూడా అంతే ప్రేమ చూపించాలన్నారు. ప్రముఖ యూ ట్యూబర్, కవి (అమ్మ డైరీలో కొన్ని పేజీలు) మంత్రి రవి మాట్లాడుతూ శ్రీ ప్రకాష్ పాఠశాల తెలుగుభాషకు పెద్ద పీట వేస్తూ తెలుగుభాషను బ్రతికిస్తున్నాయని ప్రశంసించారు. విద్యార్థులు ఆలపించిన పద్యాలు, తెలుగు గేయాలు, నృత్యాలు, సామెతలు, శ్రీశ్రీ ఖం డికలు విశేషంగా ఆకట్టుకున్నాయి, అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ముఖ్యఅతి థుల నుంచి బహుమతులు అందజేశారు. పాఠశాల జాయింట్ సెక్రటరీ సమీరా, ప్రముఖ న్యాయవాది పైడిపల్లి సూర్యనారాయణమూర్తి (చిన్ని), మీడియా కోఆర్డినేటర్ ఉషా చైతన్య, పెద్దాపురం, సామర్లకోట, కాకినాడ ప్రాంతాలకు చెందిన సాహితీవేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

బాలల హక్కులు తెలుసుకోవాలి

కాకినాడ, ఆగస్టు 28, (ఆంధ్రజ్యోతి): బాలికలు ప్రతిఒక్కరూ తమ హక్కుల గురించి తప్పకుండా తెలుసుకోవాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి జాగరపు విజయ సూచించారు. గురువారం భానుగుడి మున్సిపల్ ప్రజాపరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్త్రీ శిశుసంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సీహెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ అధికారి సీహెచ్ వెంకట్రావు ఆధ్వర్యంలో ఆమె బేటీ బచావో- బేటీ పడావోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ బాలలకు జీవించే హక్కు, లైంగిక వే ధింపులు, మంచి, చెడు స్పర్శ, బాలల సంబంధిత చట్టాల గురించి తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో బాలల హెల్ప్‌లైన్ 1098కికాల్ చేయాలని చెబుతూ.. ఆ నంబర్ పనితీరును వివరించారు. అదే విధంగా అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21ఏళ్లు నిండకుండా వివాహ ం చేసినట్టయితే బాల్య వివాహ నిర్మూలనచట్టం ప్రకారం రెండేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. సోషల్ వర్కర్ చిన్నబాబు, పాఠశాల హెచ్ఎం, విద్యార్థులు పాల్గొన్నారు.

వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

సర్పవరంజంక్షన్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): నిరక్షరాస్యత నిర్మూలనలో భాగంగా వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎంపీడీవో పసుపులేటి సతీష్ తెలిపారు. గురువారం రమణయ్యపేట మండల కార్యాలయంలో అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకానికి చెందిన 70మంది మేట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 700మంది వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా నిర్ధారించామన్నారు. స్వచ్ఛందంగా వలంటీర్లను నియమించి సాయంత్రం 5నుంచి 7గంటలలోపు విద్యనందించాలన్నారు. . డిజిటల్, ఆర్థిక అక్షరాస్యతపై అక్షర ఆంధ్ర రీసోర్స్ పర్సన్ రాజేష్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో గణేష్, వెలుగు సీసీసత్యనారాయణలు వివరించారు.

గ్రామీణ ప్రాంతాల రహదారులకు మహర్దశ : ఎమ్మెల్యే రాజప్ప

సామర్లకోట, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వంలో ఉపాధిహామీ, నాబార్డు నిధులతో మహా ర్దశ రానుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొ న్నారు. సామర్లకోట మండలం వేట్లపాలెం రైల్వే తూముల నుంచి రాయ భూపాల కొత్తూరు వరకూ నాబార్డు నిధులు రూ. 1కోటీ80 లక్షల వ్యయం తో నిర్మించనున్న లింక్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చినరాజప్ప గురువారం కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో కరక హిమమహేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ఐదేళ్ల పాలనలో రోడ్లు అభివృద్ధి కాదుకదా గుంతలలో ఒకతట్ట మట్టికూడా వేసి పూడ్చలేకపోయారని ఆరోపించారు. కూటమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జాతీయ ఉపాధి హామీ నిధులతోనూ, నాబార్డు నిధులతోనూ ఏడాది కాలంలోనే రోడ్లు అభివృద్ధి చేసి రవాణాకు మార్గం సుగమం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి కృష్ణమూర్తి, గుమ్మళ్ళ రామకృష్ణ, సర్పంచ్ చిల్లి వెంకటలక్ష్మిమోహనరావు, ఉపసర్పంచ్ గోలి శ్రీరామ్ చౌదరి, ఎంపీటీసీ పాలచర్ల సతీష్‌రేవతి, కొప్పిశెట్టి అమల, టీడీపీ నాయకులు శ్రీనివాసు, శ్రీరాములు, వెంకటేష్, ఎంపీపీ బి.సత్తిబాబు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థినులకు క్విజ్ పోటీలు

జీజీహెచ్(కాకినాడ) ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణ హత్యలను నివారించడంలో భాగంగా బాలబాలికలకు విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించే దిశగా అలాగే చట్టం పై వారికి ఉన్న పరిజ్ఞానం తెలుసుకునేందుకు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసిపి అండ్ ఎన్‌డిటి యాక్ట్)పై క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ జె.నరసింహనాయక్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సెప్టెంబర్ 1 నుంచి 15 తేదీలోపు వ్యాస రచన. వక్తృత్వ అలాగే పెయింటింగ్ పోటీలను గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో జిల్లా విద్యాశాఖ సహకారంతో నిర్వహించనున్నట్లు డాక్టర్ నాయక్ తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ పెయింటింగ్ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ. 5వేలు, రెండో బహుమతి రూ.3 వేలు, మూడో బహుమతి రూ. 2వేలుగా నిర్ణయించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అంతర్జాతీయ బాలికల దినోత్సవం అక్టోబర్ 11వ తేదీన కలెక్టర్ చేతుల మీదుగా మూడు కేటగిరిలలో నగదు, మెమెంటో, ప్రసంసా పత్రాలు అందజేస్తామని డీఎంహెచ్‌వో తెలిపారు.

వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

కాకినాడ సిటీ, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): కాకినాడ కరణంగారి జంక్షన్ విక్టరీ బజార్‌వద్ద ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమంవద్ద దివ్యాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్) 19వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవం కేక్‌ను కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు వల్లూరి సత్తిబాబు, పలివెల నవీన్, మేడపాటి బాపిరెడ్డి, పసుపులేటి చిన్నబాబులు మాట్లాడుతూ దివ్యాంగులకు రూ.6వేలు పింఛన్ వస్తుందంటే అది మందకృష్ణ మాదిగ కృషి వలనే నన్నారు. కార్యక్రమంలో కంచు గోపి, అనంత రాజు, బంతి గణపతి, వరప్రసాద్, చిన్ని, దేవరపు సురేష్, కొడతా వీరబాబు, ఎస్.రాజు, మిరియాల కుమార్, ఎంఆర్‌పీఎస్ ఎంఎస్‌పీ ఇన్‌చార్జిలు, కో ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్పీ తనిఖీ

పిఠాపురంరూరల్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం రూరల్ పోలీసుస్టేషన్‌లో కాకినాడ ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్ గురువారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. స్టేషన్ రికార్డులు, పరిసరాలు పరిశీలించారు. కేసుల పురోగతిపై సమీక్షించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారులు, ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. ఆయన వెంట పిఠాపురం సీఐ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ జానీబాషా తదితరులు ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణమే లక్ష్యం

పెద్దాపురం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి):గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారుల నిర్మాణమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. మండలంలోని పులిమేరు నుంచి విరవ గ్రామానికి వెళ్లే రహదారి నిర్మాణానికి వారు గురువారం శంకుస్థాపన చేశారు. రూ.కోటి 65 లక్షలతో నాబార్డ్ నిధులతో ఈ రహదారి నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపి అధ్యక్షుడు మెయిళ్ళ కృష్ణమూర్తి, పులిమేరు గ్రామ సర్పంచ్ తుమ్మల సురేఖ నాని, కూటమి నేతలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

కరప, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని ఎంపీడీవో మట్టపర్తి అనుపమ సూచించారు. కరపమండలం పాతర్లగడ్డ గ్రామంలో గురువారం ఉదయం ఆమె పర్యటించి ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. తడి, పొడి చెత్త సేకరణ, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ల పనితీరు, నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. గొర్రిపూడిలో డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకటశ్రీనివాసరావు పర్యటించి ఐవీఆర్ఎస్ కాల్స్, ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కూటమి నాయకులు, కార్యదర్శి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు ఇచ్చారు, ఇళ్ల నిర్మాణాలు లేవు

- ఎమ్మెల్యే ఎదుట మహిళల మొర

సామర్లకోట, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో సబ్‌స్టేషన్ పరిసరాలకు చెంది లబ్ధిదారులకు ఇచ్చిన స్థలాల్లో పునాదుల వరకే పరిమితం అయ్యాయని, తదుపరి వైసీపీ ప్రభుత్వంలో కొత్తగా ఇళ్ల స్థలాలు ఇచ్చినవారికి నేటివరకూ స్థలాలే చూప లేదని, దీంతో తాము ప్రభుత్వ లబ్ధికి దూరమయ్యామని పలువురు మహి ళలు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఎదుట గురువారం మొర పెట్టుకున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలోనే సుమారు 40 మందికి సబ్‌స్టేషన్ వద్ద ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. తాము తాత్కాలికంగా ఇళ్ళు నిర్మించుకుంటే అగ్నిప్రమాదానికి గురయ్యాయన్నారు. అప్పట్లో ప్రభుత్వం తమకు ఇళ్ల నిర్మాణాలకు రుణాలు మంజూరుచేస్తామని చెప్పినా నేటి వరకూ కార్యరూపందాల్చలేదని ఎమ్మెల్యే ఎదుట వాపోయారు. దీంతో ఎమ్మెల్యే చినరాజప్ప స్పందించారు. లబ్ధిదారుల జాబితా ఇస్తే ఏదో ఒకటి రద్దు చేసి గృహనిర్మాణ రుణం మంజూరుకు హామీ ఇచ్చారు.

పింఛన్ల పంపిణీ డ్యూటీ నుంచి తప్పించాలని వినతి

కరప, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): పింఛన్ల పంపిణీ డ్యూటీ నుంచి తమను తప్పించాలంటూ పలువురు అంగన్‌వాడీలు గురువారం ఎంపీడీవో మట్టపర్తి అనుపమకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీని అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు పనిభారం ఎక్కువగా ఉంటుందని, పిల్లలు, తల్లులకు పోషకాహారం అందించడం, బాల సంరక్షణ, విద్యతోపాటు వైద్య ఆరోగ్యపరమైన పనులతో ఇబ్బంది వస్తుందని వివరించారు.

చిరు వ్యాపారులకు ఉద్యమ ఆధార్

గండేపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిరు వ్యాపారులకు గురువారం గండేపల్లి మహిళా సమైక్య కార్యాలయంలో ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ నిర్వహించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ చేసి 200మంది చిరు వ్యాపారులకు సర్టిఫికెట్లు జారీ చేశారు. కార్యక్రమంలో డీపీఎంలు కేశవ, బాబూరావు, భరత్, అరుణ్ సందీప్, ఏపీఎం తదితరులు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

ఘనంగా వినాయకచవితి ఉత్సవాలు ప్రారంభం



మోతుగూడెం, ఆగస్టు28(ఆంధ్రజ్యోతి): మోతుగూడెం శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో గణపతి నవరాత్రులు ఘనంగా ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోయర్ సీలేరు ఏపీ జెన్కోలో సివిల్‌లో పని చేస్తోన్న చంద్రశేఖర్ ఆరు అడుగులు వినాయకుడి విగ్రహాన్ని తయారుచేయించి ప్రతిష్ఠంచారు. గణపతి ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీటీసీ వేగినాగేశ్వరరావు, చంద్రశేఖర్, కొట్టు శ్రీను, రత్నాకర్, మూర్తి పాల్గొన్నారు



వీఆర్‌పురం, (ఆంధ్రజ్యోతి): వినాయకచవితి ఉత్సవాలను గ్రామాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. వీఆర్.పురం విఘ్నేశ్వర ఆలయంలో, వీడి యో వీధిలోను, వడ్డిగూడెం, వడ్డిగూడెం కాలనీలో, రేఖపల్లి విఘ్నేశ్వరస్వామి ఆలయం దగ్గర, రాజుపేట, సీతంపేట, శ్రీరామగిరి తదితర గ్రామా ల్లో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయక ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠ చేసి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించి, నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు.

వై.రామవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలో పలుచోట్ల గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వై.రామవరం బస్‌సెంటర్, వాల్మీకివీధి, ఏఎన్ఎం సబ్‌సెంటర్ వీధిలోనూ గణనాథులను ప్రతిష్ఠించారు. భక్తులు, కమిటీ నిర్వాహకులు వినాయకుని వ్రత పూజలు ఆచరించారు. యార్లగడ్డ, పనసలపాలెం, చవిటి దిబ్బలప్రాంతాల్లో వినాయకుని ప్రతిమలునిలబెట్టారు.

దేవీపట్నం, (ఆంధ్రజ్యోతి): మండలంలో బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంటూరు గ్రామపంచాయతీ పెనికిలపాడు గ్రామం పెద్దభీంపల్లి-2 ఆర్‌అండ్ఆర్ కాలనీలో శ్రీఉమారామలింగేశ్వర స్వామి గుడి ప్రాంగణంలో వినాయక చవితివేడుకల్లో గ్రామస్తులు పూజలు చేశారు.

200చదరపు అడుగుల స్థలం ఇస్తే రూ.200అద్దె చెల్లింపు

రంపచోడవరం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులు ఇంటి స్లాబులో 200చదరపు అడుగులు స్థలం ఇచ్చిన వారికి ప్రతి నెల రూ.200 అద్దె చెలిస్తామని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం అన్నారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులు తమ నివాస గృహాల స్లాబ్‌లలో సోలార్ ప్లేట్లు అమర్చేందుకు అంగీకరిస్తే ఏపీఈపీడీసీఎల్ నుంచి ప్రతి 200 చదరపు అడుగులకు నెలకు రూ.200 చొప్పున అద్దె చెల్లిస్తారని, అదేవిధంగా వారు పొందుతున్న 200 యూనిట్ల ఉచిత సబ్సిడీ యథావిధిగా కొనసాగుతుందన్నారు. ఆసక్తి గల విద్యుత్ వినియోగదారులు రంపచోడవరం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

నేడు రంపచోడవరంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

రంపచోడవరం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): రంపచోడవరం పరిసర గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.గాబ్రియేల్ తెలిపారు. ఫీడర్లలో నిర్వహణ పనులు, లైన్ల మరమ్మతులు, ట్రీ కటింగ్ కారణంగా ఉదయం 9నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఆదికర్మయోగి యాక్టివిటీపై పూర్తి స్థాయి విచారణ

రంపచోడవరం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ)లో ఈనెల22న జరిగిన ఆదికర్మయోగి యాక్టివిటీపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదిక అందించాలని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం అన్నారు. సబ్‌కలెక్టర్ శుభం నొక్వాల్, సబ్‌కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారిణి ఎం.సావిత్రిలను నియమించినట్టు తెలిపారు.

వాల్మీకి తెగ డీఎల్ఎస్‌సీ కేసులు పరిష్కరించాలి

రంపచోడవరం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): రంపచోడవరం డివిజన్ పరిధిలోని మండలాల్లో వాల్మీకి తెగకు చెందిన డీఎల్ఎస్‌సీ కేసుల పరిష్కారం ఇప్పటివరకు ఏఒక్కరికి పరిష్కారం కాలేదని జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షుడు గొర్లె చిననారాయణ అన్నారు. జీవె నెం.58 ప్రకారం 45రోజుల్లో పూర్తి చేయాల్సిన విచారణ 20ఏళ్ల అయినా పరిష్కారం కాని పరిస్థితి నెలకొందన్నారు. జనవరిలో అల్లూరి సీతారామరాజు కలెక్టరుకు ఫిర్యాదు చేస్తే రెండు నెలల్లో డీఎల్ఎస్‌సీ కేసులు పరిష్కరించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి ఆదేశిస్తే ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.

అక్రమ కట్టడాలను కూల్చివేయాలి

రంపచోడవరం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): రంపచోడవరంలో గిరిజనేతరుల అక్రమ కట్టడాలను తక్షణమే గుర్తించి కూల్చి వేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్టు ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు మోడిద నూకరాజు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ రెవెన్యూ, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. దీని వల్ల గిరిజనేతరులు అక్రమ కట్టడాలు చట్టాలకు విరుద్ధంగా విచ్చలవిడిగా నిర్మిస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్ పాల్గొన్నారు.

పలు శాఖల సిబ్బంది తో సమీక్ష

వై.రామవరం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో బాపన్న దొర మండలంలోని పలు శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై రివ్యూ జరిపినట్లు తెలిపారు. హౌసింగ్ నిర్మాణాలపై ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తో చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆనందరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ శుభ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

31న రంపచోడవరం జిల్లా సాధన కమిటీ సమావేశం

దేవీపట్నం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి):రంపచోడవరం కేంద్రంగా కారం తమన్న దొర పేరుతో జిల్లా ప్రకటించాలని రంపచోడవరం జిల్లా సాధన కమిటీ సమావేశం ఈనెల31న దేవీపట్నం మండలం పరగసాని పాడు, బోడిగూడెం, డి.రావిలంక ఆర్‌అండ్ఆర్ కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్‌లో రంపచోడదరం జిల్లా సాధన కమిటీ, ఏపీ ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్‌చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈకార్యక్రమానికి ఆదివాసీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వరద బాధితులకు భోజన సదుపాయం

చింతూరు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): వరద ప్రభావంతో మన రాష్ట్రం మీదుగా ఛత్తీస్‌గఢ్, ఒడిస్సాలకు వెళ్లే రహదారులు నీట మునిగాయి. దీంతో అటుగా వెళ్లే వాహనాలు చట్టి, నిమ్మలగూడెంలలో భారీగా నిలిచిపోయాయి. వారందరికి జేకే సీటీ చైర్మన్ జమాల్‌ఖాన్ భోజన వసతి కల్పించారు.

ఆలయప్రాంగణంలో తనిఖీలు.. వ్యక్తి పరార్.. అలజడి..

అన్నవరం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): సత్యదేవుడి సన్నిధిలో ఆలయ ప్రాంగణం వద్ద గురువారం సాధారణ తనిఖీలు నిర్వహించారు. దీంతో ఒక వ్యక్తి పారిపోవడంతో అలజడి నెలకొంది. దీంతో భక్తులు దొంగ అనుకుని కేకలు వేయడంతో భద్రతా సిబ్బంది పరుగులు పెట్టారు. విచారణలో అతను దొంగ కాదని తేలింది. ఆరుగురు వ్యక్తులు డీఎస్సీ పరీక్షల్లో ఫెయిల్‌కావడంతో రత్నగిరిపై బసచేశారు. ఆధార్, డాక్యుమెంట్లు భద్రతా సిబ్బంది అడగడం అతని వద్ద లేకపోవడంతో ఏమైనా జరుగుతుందోననే భయంతో పరుగులు తీశాడు. మిగిలిన బ్యాచ్ సభ్యులు, వారి కుటుంబసభ్యులతో ఎస్ఐ హరిబాబు మాట్లాడడంతో అతడు దొంగతనానికి వచ్చిన వ్యక్తికాదని తేల్చారు.

ఏటీఎం కార్డు మార్చి రూ.26వేలు చోరీ

జగ్గంపేట, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): జగ్గంపేటకు చెందిన ఓ పాస్టర్‌ను దొంగ ఏమార్చి ఏటీఎం కార్డు చోరీ చేశాడు. కాకినాడకు వెళ్లే రోడ్డులో ఉన్న ఏటీఎంలో నగదు తీసుకునేందుకు పాస్టర్ వెళ్లాడు. అదేసమయంలో గుర్తుతెలియని వ్యక్తి హెల్మెట్‌తో ఏటీఎంలోకి ప్రవేశించి పాస్టర్ వెనుకన నిలబడి పిన్ నెంబర్ గమనించాడు. సాయం చేస్తానని నమ్మించి కార్డును మార్చేశాడు. అనంతరం రూ.26వేలు విత్‌డ్రా చేసి అకౌంట్ ఖాళీ చేశాడు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

వినాయకచవితి ఉత్సవాలు ప్రారంభం

జగ్గంపేట, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): కాట్రావులపల్లిలో ఎన్నారై కల్లేపల్లి రాజేష్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడిని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూను, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ అప్పలరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు జీను మణిబాబు, అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మారిశెట్టి భద్రం, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, టీడీపీ కాట్రావులపల్లి గ్రామ అధ్యక్షుడు ముసిరెడ్డి నాగేశ్వరరావులను జన్నెల జయశంకర్ దంపతులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, పసుపులేటి పవన్, పాలచర్ల నాగేంద్ర చౌదరి, భూపాలపట్నం ప్రసాద్, కంటే బుల్లబులు, బిక్కిన బాబి, కారిపల్లి సత్తిబాబు, ఎర్రా శాస్త్రి పాల్గొన్నారు. రామవరం, జగ్గంపేట గ్రామాల్లో జరిగిన వినాయకచవితి వేడుకలకు జగ్గంపేట నియోజకవర్గం ఇన్‌చార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు, కిర్లంపూడి మండలం రామచంద్రాపురం, తామరాడ, పాలెం, బూరుగుపూడి గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణనాథులను రమేష్ దర్శించుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



జగ్గంపేట: కల్లేపల్లి రాజేష్ ఏర్పాటుచేసిన వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రత్తిపాడు, (ఆంధ్రజ్యోతి): మండలంలో గణేష్ ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వినాయకచవితి వేడుకలు పురస్కరించుకుని బుధవారం గ్రామాల్లో కోలాహలంగా మండపాలు ఏర్పాటు చేసి గణనాథులను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. ప్రత్తిపాడు, ధర్మవరం, ఒమ్మంగి, రాచపల్లి, ఉత్తరకంచి, లంపకలోవ తదితర చోట్ల పెద్ద ఎత్తున వినాయక మండపాలు ఏర్పాటు చేశారు. ధర్మవరం సీతంపేటలో ఏర్పాటు చేసిన వినాయక మండలంలో గణనాథుడిని ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు దర్శించుకుని పూజలు చేశారు. గ్రామపెద్దలు నానిపల్లి చంటి, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గండేపల్లి, (ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రి వేడుకలు బుధవారం గ్రామాల్లో భక్తులు ఘనంగా నిర్వహించారు. విగ్రహాలు నెలకొల్పి ప్రత్యేక పూజలు చేశారు. మురారిలో గండేపల్లి క్లస్టర్ ఇన్‌చార్జి జాస్తి వసంత్ వినాయకుడిని దర్శించుకున్నారు. గండేపల్లి ఆదిత్య కళాశాలలో వేడుకలు జరిగాయి. గ్రామాల్లో ఆలయాలు గణపతి నామస్మరణలు మార్మోగాయి.

అన్నవరం, (ఆంధ్రజ్యోతి): సత్యదేవుడి సన్నిధిలో వినాయకచవితి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. అనివేటి మండపంలో ఏర్పాటుచేసిన ప్రత్యేకవేదికలపై స్వామి,అమ్మవార్లను మరో వేదికపై గణనాధుడిని ఆశీనులుగావించి పండితులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. చతుర్వేదపండితులు వేదస్వస్తి గావించారు. విశేష పదార్థాలను నివేదించారు. కార్యక్రమంలో ఈవో సుబ్బారావు దంపతులు పాల్గొనగా వైదిక కార్యక్రమాలను చామర్తి కన్నబాబు నిర్వహించారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలి

లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బంగార్రాజు

ప్రత్తిపాడు, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ప్రజలపై పెనుభారంగా మారిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగార్రాజు డిమాండ్ చేశారు. స్థానిక లిబరేషన్ పార్టీ కార్యాలయంలో గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమంలో మృతిచెందిన ముగ్గురు అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈసందర్భంగా బంగార్రాజు మాట్లాడారు. మోదీ, అదానీ అనుకూలంగా విద్యుత్ సంస్కరణలతో పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూప్ చార్జీలు, స్మార్ట్ మీటర్లు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈసభకు రాష్ట్ర కమిటీ సభ్యుడు మానుకొండ లచ్చబాబు అధ్యక్షత వహించగా లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.జనార్దన్, మండల నాయకులు తాడి నాగేశ్వరరావు పాల్గొన్నారు. లిబరేషన్ ప్రజా సమస్యలపై పోరాట కరపత్రాన్ని బంగార్రాజు ఆవిష్కరించారు.

ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులు సాధించాలి



ప్రత్తిపాడు, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడానికి రైతులు చర్యలు చేపట్టాలని జగ్గంపేట డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీనివాస్ చెప్పారు. రాచపల్లిలో గురువారం పొలంబడి కార్యక్రమంలో భాగంగా రైతుల వరి పంటలను స్థానిక ఏవో జోకా అమృత వ్యవసాయ సిబ్బందితో కలిసి ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఏడీఏ శ్రీనివాస్ రైతులతో మాట్లాడుతూ ఎరువులు, పురుగుమందులు అధిక మోతాదులో వినియోగించకుండా సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, కాషాయం వినియోగించి పంటలు పండించాలన్నారు. మండల వ్యవసాయాధికారి అమృత మాట్లాడుతూ 14వారాలు పొలం బడి కార్యక్రమాన్ని గ్రామాల్లో నిర్వహిస్తామని, ఈకార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

కాట్రావులపల్లిలో మంచినీటి పథకం ప్రారంభం



కల్లేపల్లి రాజేష్ ఏర్పాటు చేసిన మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న జబర్దస్త్ హైపర్ ఆది టీం

జగ్గంపేట రూరల్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): కాట్రావులపల్లిలో తాగునీటి అవసరాల కోసం ఎన్ఆర్ఐ రాజేష్ కల్లేపల్లి సమకూర్చిన మంచి నీటి పథకాన్ని గురువారం జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది టీం రాజేష్ కుటుంబ సభ్యులు ప్రారంభించారు. రూ.20లక్షలతో కల్లేపల్లి రాజేష్ బోరును ఏర్పాటుచేసి ఏగులమ్మ తల్లి గుడి వద్ద ఉన్న వాటర్ ట్యాంకుకు అనుసంధానం చేశారు. ఈసందర్భంగా హైపర్ ఆది మాట్లాడుతూ కాట్రావులపల్లి గ్రామానికి ఏ సమస్య వచ్చినా కల్లేపల్లి రాజేష్ ముందుండి సమస్యను పరిష్కరిస్తున్నారని కొనియాడారు. కాట్రావులపల్లి గ్రామానికి సమస్య వస్తే మన రాజేష్ ఉంటారని హైపర్ ఆది అన్నారు. కార్యక్రమంలో కాట్రావులపల్లి గ్రామ సర్పంచ్ పిట్ట సుగణరావు, సుంకర సీతారామయ్య, కంటే రామారావు, కల్లేపల్లి అచ్యుతం, కల్లేపల్లి శంకర్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్ర యాదవ్‌పై విమర్శలు తగవు



మాట్లాడుతున్న గౌంప శివకుమార్

ప్రత్తిపాడు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్‌పై విమర్శలు తగవని, కుల విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు మహాసేన రాజేష్ మానుకోవాలని బీసీవై పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ గౌంప శివకుమార్ అన్నారు. స్థానిక నరేంద్రగిరి కొండ వద్ద గురువారం నిర్వహించిన బీసీవై పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటూరు జిల్లా తకెళ్ళపాడులో శ్రీకృష్ణుడి రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటుచేయడాన్ని రామచంద్రయాదవ్ వ్యతిరేకిస్తే ఆ విగ్రహాన్ని తొలగించారని, ఈవిషయంలో రామచంద్రయాదవ్ సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారని శివకుమార్ చెప్పారు. అయితే మహాసేన రాజేష్ కుల విద్వేషాలు రెచ్చగొట్టేలా ఈఘటనపై రామచంద్ర యాదవ్‌ను విమరిస్తూ మాట్లాడటం దారుణమన్నారు. బీసీవై నాయకులు దేవర శ్రీను, గద్దె గోవిందరాజు, కుండల శ్రీను, వాకాడ కనకరాజు, కిలాడి శ్రీను, ఇసరపు నాగేంద్ర, మోరుకుర్తి శ్రీను, వీపి లోవబాబు, పి.మణికంఠ, పి.నాని, పి.బాబ్జి, కోన కల్యాణం పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి ఈపీఎఫ్ లబ్ధిపొందాలి

అన్నవరం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): దేవస్థానంలో పనిచేసే నాయీబ్రాహ్మణులు, వ్రతపురోహితులు కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి వికసిత భారత్ రోజ్‌గారి యోజన పథకం ద్వారా చేవడుతున్న ఈపీఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈపీఎఫ్ఓ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రాజేష్‌కుమార్ సూచించారు. గురువారం అన్నవరం దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూంలో ఉద్యోగులు, నాయీబ్రాహ్మణులు, ఇతర సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించి వాటి ప్రాధాన్యం గురించి వివరించారు. దేవస్థానంలో చాలామంది సిబ్బంది వీటిని సద్వినియోగం చేసుకుంటుండగా, అవగాహన లేమితో కొందరు చేరలేదన్నారు. కార్యక్రమంలో ఈవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

లారీని వెనకనుంచి ఢీకొట్టిన ట్రావెల్ బస్సు

గండేపల్లి, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మల్లేపల్లి గ్రామ శివారులో గురువారం హైదరాబాద్ నుంచి వైజాగ్ వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టిన ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. బస్సులో 30మంది ప్రయాణికులు ఉండగా నలుగురు గాయపడ్డారు.

స్కూటీని ఢీ కొన్న ఓల్వాబస్సు

కొబ్బరికాయల వ్యాపారికి తీవ్ర గాయాలు





గాయపడ్డా వ్యాపారి

ప్రత్తిపాడు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ధర్మవరం జాతీయ రహదారిపై కొబ్బరి కాయల బస్తాను తీసుకెళుతున్న స్కూటీని ఓల్వాబస్సు ఢీకొట్టింది. కొబ్బరికాయల వ్యాపారి తీవ్రంగా గాయపడ్డాడు. ధర్మవరం గ్రామానికి చెందిన కొబ్బరికాయల వ్యాపారి సలాది సూర్యనారాయణ గురువారం కొబ్బరికాయల బస్తాతో స్కూటీపై వస్తుండగా ధర్మవరం హైస్కూల్ జంక్షన్ వద్ద విశాఖపట్నం నుంచి విజయవాడ వెళుతున్న ఎలక్ట్రిక్ ఓల్వా బస్సు వేగంగా వచ్చి ఢీకొంది. స్కూటీ నుజ్జునుజ్జు అయి కొబ్బరికాయల వ్యాపారికి తీవ్రంగా గాయాలయ్యాయి. ప్రత్తిపాడు పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. సూర్యనారాయణను అంబులెన్స్‌లో స్థానిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గణపతి నవరాత్రులు ప్రారంభం



తొండంగి మండలం ఏవీ నగరంలో పూజలు

రౌతులపూడి, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం వినాయక చవితిని ఘనంగా జరిపారు. రౌతులపూడిలో సత్యదేవా కాలనీలో ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ ఇటంశెట్టి సూర్యభాస్కరరావు, మూలగపూడిలో సర్పంచ్ తమరాల సత్యనారాయణ, బలరామపురంలో సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, సొసైటీ అధ్యక్షుడు పైల పైడిరాజు పూజల్లో పాల్గొనగా ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు గణపతి పూజల్లో పాల్గొన్నారు.

తునిరూరల్, (ఆంధ్రజ్యోతి): వినాయక చవితిని పురస్కరించుకుని తుని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విగ్రహాలను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపేట లక్ష్మీ గణపతి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, తపోవన క్షేత్రంలో పీఠాధితులు సచ్చితానంద సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు హాజరై పూజలు చేశారు. పట్టణ మార్కెట్ యార్డు వద్ద గణపతి ఆలయంలో మాజీ మంత్రి దాడిశెట్టి రాజా పూజలు జరిపారు.

తొండంగి, (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి వేడుకలను మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏవీ నగరం శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో వినాయక చవితిని ఘనంగా జరిపారు. ఆయా గ్రామాల్లో వినాయక మంటపాల వద్ద విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గణేష్ మండపాలపై పోలీసు తనిఖీ


తునిరూరల్, (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని కమిటీ సభ్యులకు పోలీసులు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాతో నిఘా పెట్టినట్టు తుని పోలీసులు వివరించారు. వినాయకుని పందిళ్ల వద్ద అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పర్యవేక్షణ చేపడుతున్నట్లు సీఐ గీతా రామకృష్ణ తెలిపారు.



తుని రూరల్ మండలం తపోవనంలో గణపతి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

సత్యదేవుడి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

అన్నవరం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): సత్యదేవుడిని బుధవారం హైకోర్టు న్యాయమూర్తి హరిహరనాథ్ శర్మ కుటుంబసభ్యులతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందజేశారు.



ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

అదుపుతప్పి లారీని ఢీకొన్న కారు.. ఒకరికి గాయాలు

శంఖవరం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): కత్తిపూడి జాతీయ రహదారిపై అదుపుతప్పిన కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఒకరికి గాయాలయ్యాయి. అన్నవరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గురువారం సాయంత్రం కత్తిపూడి గ్రామానికి ఐదుగురు యువకులు తార్ వాహనంపై అన్నవరం వైపు వెళుతూ పెట్రోలు బంక్ సమీపంలో అదుపుతప్పి ఆగి ఉన్న లారీని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో పెనుపోతుల సుబ్రహ్మణ్యంకు గాయాలవగా మిగిలిన యువకులకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో క్షతగాత్రులను అంబులెన్స్‌లో ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసు సిబ్బందికి సీఐ ఆదేశాలు

జగ్గంపేట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): జగ్గంపేట సర్కిల్లో గణేష్ నిమజ్జనం బందోబస్తు డ్యూటీ నిర్వహిస్తున్న జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి పోలీస్ సిబ్బందికి గణేష్ ఉత్సవ కమిటీలకు సంబంధించి సూచనలు, సలహాలు సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ ఇచ్చారు. గణేష్ కమిటీ మెంబర్, మహిళా పోలీస్, బందోబస్తు డ్యూటీ నిర్వహిస్తున్న సిబ్బంది, సీఐ, ఎస్‌లతో మూడు స్టేషన్ల వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేశారు. సిబ్బంది ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే ఉపేక్షించవద్దన్నారు.

అధికారం పోయినా..విర్రవీగితే మూల్యం తప్పదు

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు

తునిరూరల్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): అధికారం లేకపోయినా వైసీపీ నాయకులు విర్రవీగడం మానుకోకపోతే మూల్యం చెల్లించక తప్పదని మాజీ మంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రామకృష్ణుడు అన్నారు. గురువారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. వైఎస్ జగన్ రాజకీయ జీవితం అగాధంలో పడినట్టేనని యనమల పేర్కొన్నారు. ప్రజాకోర్టులో పడిన శిక్షను జగన్ మరిచి, అధికారం కోసం పగటి కలలు కంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని యనమల ఆరోపించారు. గత ప్రభుత్వంలో తప్పులు చేసిన వాళ్ళే కేసులు ఎదుర్కొంటున్నారని, తప్పు చేసిన వాళ్ళు తప్పించుకోలేరని వ్యాఖ్యానించారు.

యూరియా కావాలంటే...పిండి కొనాల్సిందే?



మన గ్రోమోర్ సిబ్బందిని ప్రశ్నిస్తున్న రైతులు

మన గ్రోమోర్ సిబ్బందిపై రైతుల ఆగ్రహం

రౌతులపూడి, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): యూరియా కావాలంటే ఏదో ఒకటి పిండి అదనంగా కొనాల్సిందేనని రౌతులపూడిలో మన గ్రోమోర్ షాపు వాళ్ల కండిషన్ పెట్టడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది మందికి యూరియా ఒక్కటే ఇస్తూ, మరి కొంత మందికి అవసరం లేకున్నా దిబ్బగుళికలు, ఇరవై, ఇరవై, డీఏపీ ఏదో ఒకటి పిండిని అదనంగా కొనుగోలు చేయాలని అనడంతో తప్పనిసరి పరిస్థితిలో యూరియా కోసం అవసరం లేకున్నా షాపు వాళ్ల చెప్పిన విధంగా కొనుగోలు చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రౌతులపూడి గ్రామానికి చెందిన పలువురు రైతులు యూరియా కావాలంటే దిబ్బగుళికలు కొనాలి అనడంతో కొనుగోలు చేసానని ఆంధ్రజ్యోతికి వివరించారు. దీంతో అక్కడున్న సూపర్‌వైజర్ కోపంతో చేతిలో ఉన్న దిబ్బగుళికలు లాక్కోవడంతో సదరు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యూరియాను సక్రమంగా అందించాలని రైతులు కోరుతున్నారు.

తెలుగు భాష పై మాధుర్యాన్ని పెంపొందించుకోవాలి

తునిరూరల్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీ ప్రకాష్‌లో తెలుగు భాషా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో సాహితీవేత్త, పెద్దాపురం మహారాణి కళాశాల విశ్రాంతి ఆచార్యులు డాక్టర్ జోస్యుల కృష్ణబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు బాల గేయాలు, శతక పద్యాల పోటీలు, కథా రచన వంటి పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అకడమిక్ ఇన్‌చార్జ్‌లు డీవీ శ్రీనివాస్, అపర్ణ, నీళాదేవి, సంధ్యారాణి పాల్గొన్నారు..

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తొండంగి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలో పలు గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం తొండంగి, ఆనూరు, పైడికొండ, యాదాలపేట, కొత్తపేట, కుమ్మరిపేట, అన్నయ్యపేట, మునలయ్యపేట, యర్రయ్యపేట , యల్లయ్యపేట గ్రామాల్లో ఉదయం పదిగంటల నుంచి 12 గంటల వరకూ విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.